సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 బుధవారం 28 అక్టోబర్ 2026

తిరగబడండి.. చంప చెల్లుమనిపించేలా కొట్టండి..!!

ఎన్నికల రోజున పులివెందులలోనే ఉంటా.
కార్యకర్తపై చేయపడితే అది నా మీద పడినట్లే.
కార్యకర్తలకు జగన్ భరోసా



పులివెందుల అక్టోబర్ 27 (సీమ వార్త):

తిరగబడండి చెంప చెల్లుమనిపించేలా కొట్టండి ఈ శబ్దం రాష్ట్రవ్యాప్తంగా వినిపించేలా ఉండాలి. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా అంటూ జగన్ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. స్థానిక వైయస్సార్ ఆడిటోరియంలో మంగళవారం వైసీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అరాచక పాలన సాగుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి గుండాల దాడులు దౌర్జన్యాలు ఎక్కువయ్యాయన్నారు. ఈ దాడులను తిప్పికొట్టేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని మీ అందరికీ నేను అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దుర్మార్గపు పాలన సాగిస్తూ వైసిపి శ్రేను అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల రోజున పులివెందులలోనే ముఖం వేస్తానని ఎవరు అడ్డువస్తారో చూస్తా ఉన్నారు. గట్టిగా రెండేళ్లు కళ్ళు మూసుకుంటే వైసీపీ ప్రభుత్వం వస్తుందని ఆ తర్వాత తప్పు చేసిన ప్రతి ఒక్కరిని వదలే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పులివెందుల మున్సిపల్ పరిధిలో మొత్తం 40 వార్డులు ఉండగా కేవలం 20 వార్డులకే నామినేషన్లు వేసేలా టిడిపి నాయకులు పోలీసులు కుట్రలు కొన్నారని ఆరోపించారు. చంద్రబాబు దుర్మార్గపు పాలనను అంతమొందిస్తానని. అధికారంలోకి రాగానే ఏ ఒక్కరిని వదలను అంటూ పోలీస్ అధికారులను ప్రత్యక్షంగా హెచ్చరించారు. ప్రస్తుత వైసిపి అభ్యర్థి చైర్ పర్సన్ వైఎస్ ప్రమీల తో పాటు కౌన్సిలర్ అభ్యర్థులను కూడా గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

28 మార్చి నాటికి 114 చెరువులకు నీళ్లు

....సాగునీరు అందించే బృహత్ పథకం పూర్తి లక్ష్యం.

--తిమ్మసముద్రం పారిశ్రామిక కారిడార్‌తో కళ్యాణదుర్గం.

వైసిపి పాలనలో కళ్యాణదుర్గంలో అభివృద్ధి చేయకుండా ప్రజా జీవితాన్ని నాశనం చేశారు











కళ్యాణదుర్గం, అక్టోబర్ 27 సీమవార్త:

తిమ్మసముద్రం పారిశ్రామిక ప్రాంతాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుతో పరిసర గ్రామాల రూపురేఖలు మారనున్నాయని పేర్కొన్నారు. కళ్యాణదుర్గం మండలంలోని పింజరికొట్టాల, కదదరకుంట, మంగళకుంట, తిమ్మసముద్రం, ముద్దినాయనపల్లి గ్రామాల్లో మంగళవారం పర్యటించిన ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనుల గురించి వివరించారు. తిమ్మసముద్రం పారిశ్రామిక ప్రాంతంలో ఇప్పటికే ఉన్న భూములకు అదనంగా మరో 2,000 ఎకరాలు సేకరించి పరిశ్రమలు

దేశంలో సుభిక్ష పాలన కాంగ్రెస్తోనే సాధ్యం..!!

...దేశ, రాష్ట్ర ప్రజలకు సుభిక్ష పాలన అందించే శక్తి కాంగ్రెస్ పార్టీకే ఉంది.
కళ్యాణదుర్గంలో కాంగ్రెస్ నేతల పర్యటన.. పాల్గొన్న... కాంగ్రెస్ పార్టీ ఏపీ మీడియా చైర్మెన్ తులసిరెడ్డి.



కళ్యాణదుర్గం, అక్టోబర్ 27 సీమవార్త

రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సీనియర్ కాంగ్రెస్ నేత ఏపీ మీడియా చైర్మెన్ తులసి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి కళ్యాణదుర్గం పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ లౌకిక విధానంతో మతతత్వానికి వ్యతిరేకంగా ప్రజలందరిని సమానంగా పాలించే శక్తి కాంగ్రెస్ పార్టీకే ఉందని, స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి మార్పు దిశగా ప్రజలు ఆలోచన చేయాలని అంధ్రప్రదేశ్ మీడియా చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నేత తులసి రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలో కాంగ్రెస్ మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి బోయ శిరీష నాగరాజు, కౌన్సిలర్ సభ్యుల తరఫున ఆయన ఎన్నికల పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రధానంగా మూడు పార్టీలు పోటీ పడుతున్నాయని అన్నారు జాతీయ పార్టీ కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలు టిడిపి, - మిగతా3లో

గెలిచి చూపిద్దాం... "బాబు" కు గిఫ్ట్ నిద్దాం..!!

,.....రాప్తాడు స్థానిక సంస్థల ఎన్నికల్లో మొదలైన టిడిపి ప్రభంజనం

.....నియోజకవర్గ వ్యాప్తంగా 24 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం

....ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన ఎంపీటీసీలు

.....ఏకగ్రీవాలపై పరిటాల సునీత అభినందనల

....మరింత బాధ్యతగా ప్రజల కోసం పనిచేయాలని సూచన

.....కక్కలపల్లి కాలనీలో వైసిపికి షాక్ .....15 మంది కీలక నాయకులు టిడిపిలో చేరికలు

అనంతపురం అక్టోబర్ 27 సీమ వార్త.



రాప్తాడు నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం ప్రారంభమైంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 6మండలాల్లో మొత్తం 24 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవంగా కైవసం చేసుకుని, ప్రత్యర్థులకు ఊహించని షాక్ ఇచ్చింది. నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 24 స్థానాలు ఏకగ్రీవం కావడంపై పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వ్యక్తమవుతోంది. ఇందులో అత్యధికంగా రామగిరి మండలంలో 7ఎంపీటీసీలు ఏకగ్రీవమయ్యాయి. పేరూరు-2 లో కురుబ సుధాకర్, నసనకోట భారతి, కుంటిమద్దిలో సుకన్య, ఎంసిపల్లిలో రాధాకృష్ణ, మాదాపురంలో గంగాదేవి, పోలేపల్లిలో తిమ్మానాయుడు, రామగిరిలో రాజేశ్వరి.. చెన్నేకొత్తపల్లి మండలంలో 5 స్థానాలు - మిగతా3లో

ఎన్నికల బరిలో దూసుకెళ్తూన్న షిరింతాజ్ దాదు.

:-7వ వార్డు లో విస్తృత ప్రచారం.

:-ప్రజాసేవే తన లక్ష్యమన్న షిరింతాజ్ దాదు.





పెనుకొండ అక్టోబర్ 22 సీమవార్త. నగరపాలక ఎన్నికల నైపథ్యంలో 7 వవార్డు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి షిరింతాజ్ దాదు ఎన్నికల ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.దర్గాలో చిన్న దుకాణం నడుపుకుంటూ ప్రజలతో అనుబంధాన్ని కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నారు.7వ వార్డు అభివృద్ధే లక్ష్యం గా ప్రజలను కలుస్తూ తన అభ్యర్థిత్వాన్ని తెలియజేస్తున్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజల సమస్య ల పరిస్కారానికి కృషి చేయానే సంకల్పం తో మంత్రి సవిత చొరవ తో ఎన్నికల బరిలో నిలుస్తున్నట్లు తెలిపారు. :-వార్డు అభివృద్ధే లక్ష్యం.2024 ఎన్నికల్లో మంత్రి సవిత గెలుపు కోసం కృషి చేశాను. వార్డు లో సమస్య ల పరిష్కారం కోసం కృషి చేశాను.వార్డు లో రోడ్ల సమస్య లను గుర్తించాం.అవసరమైన ప్రాంతాల్లో నూతన రహదారుల నిర్మిణానికి కృషి చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు.వార్డు లో ప్రజల అవసరాలను గుర్తించి డ్రైనేజీలు, రహదారులు,వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పన కు కృషి చేస్తానన్నారు.ప్రజల నుంచి వచ్చే సమస్య లు స్వీకరించి మంత్రి సవిత దృష్టి కి తీసుకెళ్లి మంత్రి చొరవతో సమస్య లు పరిష్కారించేందుకు షిరింతాజ్ దాదు కృషి చేస్తానన్నారు.:-టీడీపీ తో అనుబంధం. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తున్నానని తెలిపారు.టిడిపి తో చాల అనుబంధం ఉందని అయితే ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యం తో ముందుకు సాగుతున్నానన్నారు.పురపాలకలో 7వ వార్డు లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించి న మంత్రి సవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. :-ప్రజల దీవెనలతో గెలుస్తాం. ప్రజల మద్దతు, వారి దీవెనలతో గెలిచి వార్డును అభివృద్ధి లోకి తెస్తానన్నారు.ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని సమస్యల పరిష్కార దిశగా పని చేస్తానని షిరింతాజ్ దాదు అన్నారు.

3 వ రోజు మెళవాయి లో భారీ ప్రచార హోరు

చైర్మన్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ అభ్యర్థి జే.నారాయణ గౌడ్ కు మద్దతుగా ఇంటింటికీ ప్రచారం



మడకశిర అక్టోబర్ 27 సీమ వార్త మండల పరిధిలోని మెలవాయి పంచాయతీలో మంగళవారం ఎంపీటీసీ కూటమి అభ్యర్థి జే.నారాయణ గౌడ్ కి , జడ్పిటిసి అభ్యర్థి గుండుమల చంద్రప్ప గెలుపు కోసం రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో భారీ ప్రచారం నిర్వహించారు. భారీ జన సందోహం మధ్య నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఎంపీటీసీ అభ్యర్థి జే.నారాయణ గౌడ్ గ గెలుపు ఖాయమని, మేలవాయిలో కూటమి జెండా ఎగురుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ శాశ్వత డీలర్లు, నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

16 ఎంపీటీసీ స్థానాలకు బరిలో 44 మంది అభ్యర్థులు





అమరాపురం అక్టోబర్ 27 సీమవార్త మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసిన ప్రధాన పార్టీలు టిడిపి, వైకాపా, కాంగ్రెస్, సిపిఐ, జనసేన పార్టీ అభ్యర్థుల బీఫారాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి సయ్యద్ హఫీజిల్లా, ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామారావులకు మంగళవారం అందజేశారు. తెలుగుదేశం పార్టీ నుండి 16, వైకాపా నుండి 16, కాంగ్రెస్ పార్టీ నుండి 8, సిపిఐ నుండి 2, జనసేన పార్టీ నుండి1 వంతున బీఫారాలు అందినట్లు వారు పేర్కొన్నారు. అందులో ఒకటి ఇండిపెండెంట్ అభ్యర్థి నిద్రగట్ట ఎంపిటిసి స్థానం నుండి.రంగంలో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

పెనుకొండ మున్సిపాలిటీలో టీడీపీ అభ్యర్థుల తరపున విస్తృత ప్రచారం.

:-కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన కన్వీనర్ శ్రీరాములు.





పెనుకొండ అక్టోబర్ 27 సీమవార్త. పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని 12, 13, 14వ,16 వ వార్డుల్లో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహించారు. పెనుకొండ మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీరాములు ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ఆయా వార్డుల్లో పర్యటిస్తూ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రచారంలో 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఆవుల హేమలతా నరేంద్ర, 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సాహితీ శబరిష్, 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రమణమ్మ,16 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి షమీవుల్లా లకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అలాగే మున్సిపల్ చైర్మన్ అభ్యర్థికి మద్దతు తెలియజేస్తూ, ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ప్రజల మద్దతు కోరారు.ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో పాటు పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అమృత్ పథకం ద్వారా ప్రతి ఇంటికీ ఫిల్టర్ చేసిన తాగునీటిని సరఫరా చేయడం సహా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. పెనుకొండ మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొంటూ, ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని శ్రీరాములు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థులు,ఎన్డీఏ కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తుది ఎంపీటీసీ జాబితాలో 29 మంది ఎంపిక..

ఎంపీడీవో వెంకటేశు



ధర్మవరం రూరల్ అక్టోబర్ 27 సీమ వార్త : ధర్మవరం మండల పరిధిలోని 13 ఎంపీటీసీలకు గాను 29 మంది ఎంపీటీసీలను తుది జాబితాలో అధికార పూర్వకంగా ప్రకటించడం జరిగిందని ఎంపీడీవో వెంకటేశు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అక్టోబర్ 27వ తేదీ ఉపసంహరణ కార్యక్రమంలో 35 మంది ఉపసంహరించుకోవడం జరిగిందని వారు తెలిపారు. మొత్తం తుది జాబితాలో పార్టీల వారీగా వెళితే వైఎస్ఆర్సిపి 13 మంది, టిడిపి 11 మంది, జనసేన పార్టీ ఇద్దరూ, బిజెపి ఒకరు, కాంగ్రెస్ ఒకరు, ఇండిపెండెంట్ ఒకరు వెరసి 29 మంది తుది జాబితాలో ఉన్నారని తెలిపారు.

తిప్పేపల్లి టిడిపి ఎంపీటీసీ స్థానం గెలుపు లాంఛనమే

గ్రామాల్లో విస్తృత ప్రచారం

అభ్యర్థి జిలా జిర్ల శ్రీనివాసరెడ్డి



ఓబులదేవరచెరువు (అక్టోబర్27)సీమవార్త సాయంకాలం: తిప్పేపల్లి ఎంపీటీసీ పరిధి గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ గుర్తు సైకిల్ స్పీడు పెరిగిందని ఇక గెలుపు లాంఛనమే అని అభ్యర్థి జి. శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాసరెడ్డి తో పాటు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కంచి సురేష్, నాయకులు కొత్త సుధాకర్ రెడ్డి,గంటా శ్రీనివాసులు,మహేశ్వర్ రెడ్డి తదితర నాయకులు,కార్యకర్తలు మంగళవారం మామిళ్ళకుంట్లపల్లి,ఎం. కొత్తపల్లి,వడ్డీ వారి పల్లి తో పాటు పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.వైసిపి అరాచక పాలన అంతం కావాలంటే ఫ్యాన్ గుర్తు అభ్యర్థులను ఇంటికి పంపాలన్నారు.వారు చెప్పే మోసపూరిత వాగ్దానాలు నమ్మవద్దని తెలిపారు.టిడిపి అభ్యర్థులు గెలిస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రజలకు భవిష్యత్తు కూడా ఎంతో గొప్పగా ఉంటుందన్నారు. కేవలం సైకిల్ గుర్తుకు మాత్రమే ఓటు వేసి టిడిపి అభ్యర్థులను ఘనంగా గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

9వ వార్డులో విజయ్ కుమార్ సుడిగాలి ప్రచారం..

సైకిల్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థన

100 రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తా - కొట్టే విజయ్ కుమార్ హామీ



తాడిపత్రి, అక్టోబర్ 27 సీమవార్త: తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో 9వ వార్డులో టీడీపీ దూకుడు పెంచింది. పట్టణంలోని శ్రీరాములపేట పరిధిలోని 9వ వార్డు టీడీపీ అభ్యర్థి కొట్టే విజయ్ కుమార్ సుడిగాలి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి దిశా నిర్దేశంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా కొట్టే విజయ్ కుమార్ మాట్లాడుతూ వార్డులో ప్రధాన సమస్యలుగా ఉన్న తాగునీటి కొరత, అస్తవ్యస్త డ్రైనేజీ వ్యవస్థపై ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. తనను కౌన్సిలర్‌గా గెలిపిస్తే ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సహకారంతో 100 రోజుల్లోనే అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు.మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి షేక్ రేష్మా పర్వీన్ కి మరియు తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు శైలేందర్ రెడ్డి, ఎర్రం శెట్టి రామాంజనేయులు, వారాది భాస్కర్, స్టోర్ ప్రసాద్, కొట్టే జనార్దన్, పాతకోట బబ్లు, మంగపట్నం శ్రీనివాసులు, రాగే సంజమ్మ, సుధాకర్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

16వ వార్డులో జనసేన కౌన్సిలర్ అభ్యర్థి

విస్తృతంగా ప్రచారం



మడకశిర అక్టోబర్ 27 సీమ వార్త పట్టణంలోని 16 వ వార్డులో కూటమి ఎన్నికల్లో భాగంగా జనసేన అభ్యర్థిగా ప్రకటించిన మాధవి మంగళవారం విస్తృతంగా ప్రచారం చేపట్టారు. జనసేన యువ నాయకుడు యశ్వంత్ తల్లి మాధవికి జనసేన టికెట్ కేటాయించడంతో వారు 16వ వార్డులో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా విశ్రాంత ఏ డి సి సి బ్యాంక్ కార్యదర్శి సరసప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అన్ని రంగాల్లో ప్రతి ఒక్కరికి న్యాయం చేయడం జరిగిందని దానిలోని భాగంగానే ఈసారి తాము జనసేన పార్టీ తరపున పోటీ చేస్తున్నామని తమకు ఈ అవకాశాన్ని కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ జనసేన పార్టీ గుర్తు గాజు గుర్తుకి వేసి వేయించి గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. పట్టణములో తప్పకుండా జనసేన చైర్మన్ అభ్యర్థి శారద రాధాకృష్ణ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

వసుంధర దేవి ప్రచారంలో పరిగి వేణుగోపాలరావు

కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి



లేపాక్షి అక్టోబర్ 27 సీమ వార్త : హిందూపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్, బీజేపీ నాయకుడు పరిగి వేణుగోపాలరావు పాల్గొన్నారు. పట్టణంలోని సుగూరు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వసుంధర దేవి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రచార రథంపై పట్టణంలోని పలనీ నగర్, వాల్మీకి సర్కిల్, బెంగళూరు రోడ్డు, చిన్న మార్కెట్, సత్యనారాయణపేట, కోట తదితర ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా పరిగి వేణుగోపాలరావు మాట్లాడుతూ, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మంజునాథ్‌తో పాటు కౌన్సిలర్ అభ్యర్థుల విజయానికి కూటమి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రజలతో మమేకం కావాలని, కూటమి అభ్యర్థులకు ప్రజల మద్దతు కూడగట్టేందుకు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లి తమ అభిప్రాయాలను వివరించాలని ఆయన కోరారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వసుంధర దేవి ఎన్నికల ప్రచారంలో పరిగి వేణుగోపాలరావు పాల్గొనడంతో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. హిందూపురం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కూటమి శ్రేణులు ప్రచారాన్ని మరింత విస్తృతం చేస్తున్నాయి.

జనసేన చైర్మన్ అభ్యర్థి శారద రాధాకృష్ణను మెజార్టీతో గెలిపించండి



మడకశిర అక్టోబర్ 27 సీమ వార్త స్థానిక ఎన్నికల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శారద రాధాకృష్ణను మెజార్టీతో గెలిపించాలని నాయకులు కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. మంగళవారం పట్టణంలోని ప్రతి వార్డులోనూ తిరుగుతూ జనసేన అభ్యర్థి శారద రాధాకృష్ణ కౌన్సిలర్లను గెలిపించాలని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అన్ని రంగాల్లో అన్ని వర్గాల వారికి న్యాయం చేయడం జరిగిందని దానిలోని బలంగానే జనసేన అభ్యర్థి శారద రాధాకృష్ణను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ప్రతి వార్డులోనూ మౌలిక వసతులు కల్పించి ప్రతి ఒక్కరికి న్యాయం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా చైర్మన్ అభ్యర్థి శారద రాధాకృష్ణ ప్రజలకు తెలియజేయడం జరిగింది.

డిగ్రీ ఫలితాల్లో సత్తా చాటిన వేదవ్యాస కళాశాల విద్యార్థులు



ప్రొద్దుటూరు, అక్టోబర్ 27, (సీమవార్త): యోగి వేమన విశ్వవిద్యాలయం డిగ్రీ రెండో సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో శ్రీ వేదవ్యాస డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ జీపీఏ సాధించి ప్రతిభ కనబరిచారని కళాశాల కరస్పాండెంట్ ఎల్. నాగేశ్వర రెడ్డి తెలిపారు. బీఎస్సీ విభాగంలో ఎన్. నాగ దనుశ్రీ, ఎన్. సుజన 9.63 జీపీఏతో ముందంజలో నిలిచారు. కె. అలివేలు, ఎం. హరి ప్రసన్న లక్ష్మి, పి. భవాని దేవి, ఎన్. గురుపవన్, ఎన్. జబీర్ 9.25 జీపీఏ సాధించారు. బీకాం విభాగంలో ఎన్. వసీమా సుల్తానా 9.50 జీపీఏ, ఎన్. భార్గవి 9.25 జీపీఏ సాధించగా, ఎస్. పోసేశ్వరి, వై. ఆర్షియా, కె. షేక్ ఆయేషా అజ్మత్, పి. రహీమూన్ 9.13 జీపీఏతో ప్రతిభ చాటారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యక్షుడు జి. సుదర్శన రెడ్డి, కరస్పాండెంట్ ఎల్. నాగేశ్వర రెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త రామలక్ష్మిరెడ్డి, యాసిన్, నాగరాజు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల బోధన ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని వారు సంతోషం వ్యక్తం చేశారు.

కల్లుమర్రి పంచాయతీ అగ్రంపల్లి గ్రామంలో హోరెత్తిన కూటమి ఎన్నికల ప్రచారం



మడకశిర అక్టోబర్ 27 సీమ వార్త మండల పరిధిలోని అగ్రం పల్లిలో మంగళవారం స్థానిక సంస్థల ఎన్నికల రణక్షేత్రంలో కూటమి అభ్యర్థుల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం కల్లుమర్రి పంచాయతీ అగ్రంపల్లి లో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి సంయుక్త ఆధ్వర్యంలో భారీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మడకశిర మండలం జడ్పిటిసి అభ్యర్థి గా గుండుమల చంద్రప్ప , కల్లుమర్రి స్థానానికి పోటీ చేస్తున్న ఎంపీటీసీ అభ్యర్థిని కే. శారద తరపున గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి అభ్యర్థి చంద్రప్ప మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, శారద గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కల్లుమర్రి పంచాయతీ అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థుల విజయం ఎంతో అవసరమని ఆయన ఓటర్లకు వివరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, మరియు భారీ సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొని అభ్యర్థులకు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కల్లుమర్రి నాగరాజు , కల్లుమర్రి, గంతలపల్లి, అగ్రంపల్లి ఎల్లోటి, తడకలపల్లి గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు మన ఓటు - సైకిల్ గుర్తుకే గెలిపిద్దాం.. కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో విజయం వైపు నడిపిద్దాం అని నినాదంతో జోరుగా ప్రచారం చేపట్టారు

సూపర్ సిక్స్ ....సంక్షేమమే ప్రస్తావనగా ఇంటింటా ప్రచారం.

:-తల్లికి వందనం-అన్నదాత సుఖీభవ.

:-దీపం -స్త్రీశక్తి పథకాలు ప్రస్తావగా.

:-21వ వార్డు అభ్యర్థి దారపనేని రామలింగ.





పెనుకొండ అక్టోబర్ 27 సీమవార్త. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ప్రధాన లక్ష్యం గా చేసుకుంటూ 21వవార్డు అభ్యర్థి ని దారపనేని రామలింగ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు.వార్డులో నేరుగా ఓటర్లను కలుస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థి స్తున్నారు.గత వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. :-సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలపై ప్రస్తావన. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశ పెట్టిన తల్లికి వందనం, దీపం పథకం, స్త్రీశక్తి,అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా ఫించన్లు, అన్నాక్యాంటిన్ లు వంటి సంక్షేమ పథకాలు ఓటర్లకు గుర్తుచేస్తు ఓట్లు అభ్యర్థిస్తున్నారు. :-పథకాలు తో పాటు వార్డు అభివృద్ధి లోకి తెస్తా. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తూ... వార్డు ను అభివృద్ధి బాటలోకి తీసుకు వస్తానని దారపనేని రామలింగ అన్నారు.డ్రైనేజీలు,కాలువ సమస్య లు, వీధి దీపాలు వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు.పారిశుధ్య నిర్వహనకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తానన్నారు.వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను గుర్తించి వాటి పరిష్కార దిశగా అడుగులు వేస్తానని తెలియజేశారు. :-ప్రజలతో మమేకమై ఇంటింటాప్రచాం. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం లో భాగంగా దారపనేని రామలింగ ఇంటింటా ప్రచారం చేస్తున్నారు.వార్డులో ఓటర్లను కలుస్తూ తమ అభ్యర్థిత్వాన్ని వివరిస్తూ ముందుకు కదులు తున్నారు.వార్డు లో సమస్య లు వింటూ తమకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థి స్తున్నారు. :-మంత్రి సవితమ్మ సహకారంతో వార్డు అభివృద్ధి. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవతమ్మ సహకారంతో 21 వ వార్డు ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తా నన్నారు. 21 వ వార్డులో ప్రజా సేవ చేయడానికి నాకు అవకాశం కల్పించిన మంత్రి సవితమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని సమస్యల పరిష్కారం దిశగా పని చేస్తానని దారపనేని అన్నారు.

గెలుపు పై ఎవరి ధీమా వారిదే....

ఓడి చెరువు...జడ్పిటిసి అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ

నువ్వా-నేనా అన్నట్టు ఇరు వర్గాల ప్రచారం

టిడిపి...సిరియాల ప్రసాద్

వైసిపి...రాజు నాయుడు





ఓబులదేవరచెరువు (అక్టోబర్27)సీమవార్త: ఓడి చెరువు మండలం టిడిపి,వైసిపి పార్టీల జడ్పిటిసి అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ తరపున జడ్పిటిసి అభ్యర్థిగా నామినేషన్ వేసిన సిరియాల ప్రసాద్ ఓడి చెరువు మండలంలోని చింతమానుపల్లికి చెందిన బీసీ వర్గానికి చెందిన వారు.వారిది స్వగ్రామం చింతమనపల్లి అయినప్పటికీ వ్యాపార రీత్యా వారి కుటుంబం ప్రస్తుతం మదనపల్లిలో స్థిరపడినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం అక్కడే వారు నివాసం ఉన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల జడ్పిటిసి అభ్యర్థి అన్వేషణలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధిష్టాన వర్గాలు సిరియాల ప్రసాద్ ను రాజకీయ రంగంలోకి అరంగ్రేటం చేయించారు.గత పది రోజుల క్రితం టిడిపి జెడ్పిటిసి అభ్యర్థి కోసం పలువురి పేర్లు వినిపించినప్పటికీ చివరకు మండల,జిల్లా స్థాయి ప్రముఖ నాయకులు సిరియాల ప్రసాద్ ను ఎంపిక చేసి అభ్యర్థిగా ఖరారు చేశారు.దీంతో ఆయన నామినేషన్ల చివరి రోజున శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి జిల్లా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అయితే తెలుగుదేశం పార్టీలో మండల వ్యాప్తంగా ఉన్న కొంతమంది సీనియర్ నాయకులను కాదని కొత్త ముఖం ను పరిచయం చేసి జెడ్పిటిసి అభ్యర్థిగా ఖరారు చేసి ఆయనతో నామినేషన్ వేయించడం పై వారు అసంతృప్తిగా ఉన్నట్లు ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.ఏది ఏమైనప్పటికీ నామినేషన్ అనంతరం ప్రసాద్ గత రెండు రోజులుగా మండలంలో పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలతో ప్రచారం చేపట్టారు. ఈ నేపథ్యంలో అసంతృప్తికి గురైన సీనియర్ నేతలు... అభ్యర్థి అయిన ప్రసాద్ కు సహకరిస్తారా లేదా అనేది ఓటింగ్,ఓట్ల లెక్కింపు వరకు వేచి చూడాల్సి ఉంది. మద్దేరాజు నాయుడు-వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థి ఓడి చెరువు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా మద్దే.రాజు నాయుడు బరిలో నిలిచారు. మండలంలోని ఇనగలూరు గ్రామానికి చెందిన రాజు నాయుడు గత 15 ఏళ్లుగా వైసీపీలో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.గతంలో ఓడి చెరువు మండల కన్వీనర్ గా కూడా కొనసాగారు.అంతేగాక గతంలో జరిగిన స్థానిక సంస్థలు,సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు ఎంతో కృషి చేసారు.అలాగే మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలతో మంచి సంబంధాలు కలిగిన నాయకుడిగా పేరు సంపాదించారు. దీంతోపాటు మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి నమ్మకమైన వ్యక్తిగా రాజకీయాల్లో రాణిస్తూ తన మార్కును ప్రదర్శించారు. వైసిపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి తో మంచి సత్స సంబంధాలు కలిగి న వ్యక్తిగా కూడా పేరుపొందారు. గతంలో వైసీపీ పార్టీకి చేసిన సేవలు,కార్యక్రమాలు ప్రజలతో ఆయనకున్న సంబంధాల ను గుర్తించి ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాన్ని అధిష్టానం కలిగించింది. ప్రస్తుత ఎన్నికల్లో పోటీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ,తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి అభ్యర్థుల మధ్య పోటీ నువ్వా- నేనా అన్నట్టుగా సాగుతోంది.అయితే ఎవరికి వారు తమ పార్టీ గతంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు,సేవా కార్యక్రమాలు తమను గెలిపిస్తాయనే నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనాప్పటికీ ప్రజా తీర్పు వెలువడే వరకు వేచి ఉండాల్సిందేనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ప్రజా సేవే లక్ష్యంగా స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు

బీజేపీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు బీ-ఫారాలు అందించిన హరీష్ బాబు

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యత కావాలి...హరీష్ బాబు

ఎన్డీఏ కూటమి సమన్వయంతో అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి ....హరీష్ బాబు






ధర్మవరం రూరల్ అక్టోబరు 27 సీమవార్త :-- రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమిలో భాగంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరపున ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు మంగళవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్ బాబు బీ-ఫారాలు అందించారు. ధర్మవరం నియోజకవర్గంలో తాడిమర్రి ,ముదిగుబ్బ మండలాల జడ్పీటీసీ స్థానాలతో పాటు నాలుగు మండలాల పరిధిలోని ఎంపీటీసీ స్థానాలకు బీజేపీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు పార్టీ అధికారిక అభ్యర్థిత్వానికి సంబంధించిన బీ-ఫారాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేసి, ప్రజల మద్దతుతో విజయం సాధించేందుకు కృషి చేయాలని హరీష్ బాబు వారిని సూచించారుజడ్పీటీసీ అభ్యర్థులు:-...వారి వివరాలు... తాడిమర్రి మండల జడ్పీటీసీ అభ్యర్థి దేవర రాము, ముదిగుబ్బ మండల జడ్పీటీసీ అభ్యర్థి గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్‌లకు హరీష్ బాబు బీ-ఫారాలను అందజేశారు. ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని వివిధ ఎంపీటీసీ స్థానాలకు బీజేపీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు కూడా బీ-ఫారాలు అందజేశారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి: ధర్మవరం రూరల్:- పోతుకుంట ఎంపీటీసీ అభ్యర్థి అంగజాల రాజశేఖర్. బత్తలపల్లి:- బత్తలపల్లి--2 ఎంపీటీసీ అభ్యర్థి చిన్న పెద్దలు, డి. చెర్లోపల్లి ఎంపీటీసీ అభ్యర్థి వెంకటేశ్వర రెడ్డి, అప్రాచెరువు ఎంపీటీసీ అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి, తాడిమర్రి :- దాడితోట ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి, పెద్దకోట్ల ఎంపీటీసీ అభ్యర్థి ఆర్వేటి రత్నమ్మ. ముదిగుబ్బ:- ముక్తాపురం అభ్యర్థి లక్ష్మీపతి నాయుడు, చిన్నకోట్ల అభ్యర్థి సి. రత్నమ్మ, ఏనుములవారిపల్లి అభ్యర్థి బి. జ్యోతి బాయి, మల్లేపల్లి--1 అభ్యర్థి శోభా దేవి.బీజేపీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలని, గ్రామాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందేందుకు కృషి చేయాలని సూచించారు.ఎన్డీఏ కూటమి భాగస్వామ్య పార్టీల సమన్వయంతో ఎన్నికల్లో ముందుకు సాగుతూ, పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కదులుతున్న రైలు నుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు..

బైక్‌పై 5 కి.మీ మోసుకొచ్చి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది

ధర్మవరం రూరల్ అక్టోబర్ 27 సీమ వార్త : కదులుతున్న రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనలో 108 అంబులెన్స్ సిబ్బంది (పైలట్ మన్నల రాము, ఈఎంటీ రామాంజినేయులు) అత్యంత సమయస్ఫూర్తితో వ్యవహరించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రమాదం జరిగిన స్థలానికి అంబులెన్స్ వెళ్లేందుకు రోడ్డు మార్గం లేకపోవడంతో, బైక్‌పై సుమారు 5 కిలోమీటర్ల మేర బాధితుడిని మోసుకొచ్చి ఆసుపత్రికి తరలించారు.?సంఘటన వివరాలను ?ధర్మవరం జి ఆర్ పి రైల్వే సీఐ హారూన్ బాషా, జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ చాంద్ బాషా తెలుపుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక వ్యక్తి మైసూర్ ఎక్స్‌ప్రెస్ లో మధురై నుంచి బెంగళూరు వైపు ప్రయాణిస్తున్నాడు. ప్రయాణంలో భాగంగా చిగిచెర్ల-జంగాలపల్లి - రైల్వే స్టేషన్ల మధ్య రైలు తలుపు దగ్గర నిలబడగా, ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు అని తెలిపారు. ?అదే సమయంలో ట్రాక్ పరిశీలిస్తున్న ట్రాక్‌మ్యాన్ గాయపడిన వ్యక్తిని గుర్తించి వెంటనే 108 సిబ్బందికి సమాచారం అందించాడు అని తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే 108 పైలట్ రాము, ఈఎంటీ రామాంజనేయులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అయితే, ప్రమాద స్థలానికి అంబులెన్స్ వెళ్లేందుకు సరైన దారి లేకపోవడంతో సిబ్బంది ఏమాత్రం వెనుకంజ వేయలేదు అని,?సాహసోపేతంగా ప్రాథమిక చికిత్స కొరకు ?లైన్‌మ్యాన్ ద్విచక్ర వాహనం (బైక్) సహాయంతో తీవ్ర గాయాలతో ఉన్న బాధితుడిని ద్విచక్రవాహనంపై ఎక్కించుకుని, సుమారు 5 కిలోమీటర్ల దూరం కష్టపడి అంబులెన్స్ ఉన్న ప్రాంతానికి చేర్చారు. ఈ క్రమంలో పైలట్ బట్టలు కూడా రక్తంతో తడిసిపోయాయి. అక్కడి నుంచి వెంటనే అంబులెన్స్‌లో ప్రాథమిక చికిత్స అందిస్తూ అనంతపురం ప్రభుత్వ సర్వజనాసుపత్రి కి తరలించారు అని తెలిపారు. ?ప్రస్తుతం బాధితుడు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, అతని పరిస్థితి విషమంగా



ఉందని పోలీసులు తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడేందుకు 108 సిబ్బంది ప్రదర్శించిన సమయస్ఫూర్తిని, సాహసాన్ని స్థానికులు, అధికారులు విశేషంగా అభినందించారు.

సైకిల్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించండి

లిలిలిఎంపీటీసీ అభ్యర్థులు పిట్టా ఓబుల్ రెడ్డి,మోపురి అంజినప్ప



ఓబులదేవరచెరువు (అక్టోబర్28) సీమవార్త: ఓడి చెరువు మండల కేంద్రంలో ఎంపీటీసీ అభ్యర్థులు పిట్టా ఓబుల్ రెడ్డి,మోపురి అంజినప్పలు తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారం చేశారు.ఈ సందర్భంగా సైకిల్ గుర్తుకు ఓటు వేసి తమకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల కేంద్రమైన ఓడి చెరువులో మంగళవారం వారు ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం ప్రజలకు ఎన్నో పథకాలు అందించారని తెలిపారు.సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఇంతవరకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అందించిన పథకాలే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకు సోపానాలు అవుతాయన్నారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నిజాం వలి, నాయకులు మండోజి ఆరిఫ్ ఖాన్,మోపురి రవి తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అగమండలశీ మధుడి పంచాయతీ లో హోరెత్తిన కూటమి ఎన్నికల ప్రచారం



మడకశిర అక్టోబర్ 27 సీమ వార్త నియోజకవర్గ పరిధిలోని అగళి మండలం. మధుడి పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల రణక్షేత్రంలో కూటమి అభ్యర్థుల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం మధుడి పంచాయతీ లో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి సంయుక్త ఆధ్వర్యంలో భారీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగళి మండలం జడ్పిటిసి అభ్యర్థి గా ప్రమీల , మధుడి పంచాయతీ స్థానానికి పోటీ చేస్తున్న ఎంపీటీసీ అభ్యర్థిని . గంగమ్మ తరపున గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచు యాదవ్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, మరియు భారీ సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొని అభ్యర్థులకు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అగళి తిప్పేస్వామి , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మధుడి పంచాయతీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైకాపా నుండి టిడిపిలో చేరిక.



మడకశిర అక్టోబర్ 27 సీమ వార్త నియోజకవర్గ పరిధిలోని వైకాపా నాయకులు మంగళవారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టీడీపీలోకి వైసీపీ నాయకుల తినడం జరిగింది. వివరాలకు వెళితే నియోజకవర్గ పరిధిలోని అగళి మండలం జంగమనారనపల్లిలో వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన పలువురు నాయకుల. నియోజకవర్గం అగళి మండలం జంగమనారనపల్లి గ్రామానికి చెందిన గొల్ల మంజునాథ్, రవిష్, చంద్ర, జగదీష్, కంభన్న తదితరులు వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేసి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ సిద్ధాంతాలు, పార్టీ నాయకత్వంపై విశ్వాసంతో వారు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ చేరికలతో జంగమనారనపల్లిలో టీడీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు, టిడిపి నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లోకేష్ కు ఓటు వేద్దాం... అభివృద్ధి కి బాట వేద్దాం.



పెనుకొండ అక్టోబర్ 25 సీమవార్త. జనసేన పార్టీ అభ్యర్థి 2వవార్డు అభ్యర్థి లోకేష్ గాజు గ్లాసు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని 2వ వార్డు లో ఓటర్లను అభ్యర్థించారు. ఇంటింటికి వెళ్లి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి చేస్తున్న అభివృద్ధి ని వివరిస్తున్నారు.ఒక్క అవకాశం ఇవ్వండి వార్డును అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. మాటకు కట్టబడి ఉంటానని తెలిపారు.గతంలో 2 వవార్డు ఏమాత్రం అభివృద్ధి జరగలేదని వాపోయారు. నన్ను గెలిపించండి వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

'ఫ్యాన్ గుర్తు'కు ఓటు వేయండి...





పెనుకొండ అక్టోబర్ 27 సీమవార్త. ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని చల్లా సువర్ణ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెనుకొండ నాయకులు సూర్య ప్రకాష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు ఈ సందర్భంగా వారు ఓటర్లతో మమేకమవుతూ ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.మండలం లోని గొల్లపల్లిలో ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్ల పాలనను, ఈ రెండున్నరేళ్ల పాలనను వివరించారు.చంద్రబాబు ఇచ్చిన హామీలు..అమలు చేయని వైనాన్ని, నిత్యావసర సరుకుల ధరలను గుర్తు చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే పెనుకొండ ను అభివృద్ధి చేస్తానన్నారు.

వైకాపా ఎంపీటీసీ అభ్యర్థి విజయానికి విస్తృతంగా ప్రచారం



మడకశిర అక్టోబర్ 27 సీమ వార్త మండల పరిధిలోని వైబి హళ్లి పంచాయతీ ఎంపీటీసీ అభ్యర్థి ఎం ఎల్ విశ్వనాథ్ గౌడ్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైసీ గోవర్ధన్ రెడ్డి , పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి రామిరెడ్డి ,పంచాయతీ అధ్యక్షులు వైసి బాలకృష్ణ రెడ్డి , జిల్లా రైతు సంఘం కార్యదర్శి మనోహర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి, మండల కార్యదర్శి హనుమంత గౌడ్, హనుమంతు,బిఎల్ఎ లు నరసింహమూర్తి, శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు దొడ్డయ్య గౌడ్, మదన్ మోహన్ రెడ్డి, విశ్వేశ్వర్ గౌడ, హనుమంత గౌడ్,ఎంబి హనుమంతరాయప్ప, దాసన్న, లక్ష్మీనరసప్ప, నాగరాజ్ , హనుమంతు,వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ల కోసం నవంబర్ 2న ప్రత్యేక అవకాశం

అర్హులను గుర్తించి సహకారం అందించాలి: మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్



ప్రొద్దుటూరు, అక్టోబర్ 27, (సీమవార్త): దివ్యాంగులకు సదరం ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు నవంబర్ 2న సదరం స్లాట్ ప్రారంభం కానుందని మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. పురపాలక సంఘ పరిధిలోని అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో కమిషనర్ జిన్నా రోడ్డు సచివాలయాన్ని సందర్శించి, సదరం ధ్రువీకరణ పత్రాలు లేని అర్హులైన దివ్యాంగులను గుర్తించే ప్రక్రియపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. వార్డు విద్యా కార్యదర్శులు తమ సచివాలయ పరిధిలో అర్హులను వెంటనే గుర్తించి, సదరం సర్టిఫికెట్లు పొందేందుకు అవసరమైన అవగాహన కల్పించడంతో పాటు తగిన సహకారం అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అర్హులైన దివ్యాంగులకు అందేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో ఏవైనా సహాయాలు అవసరమైతే సచివాలయ సిబ్బందిని సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో విద్యా కార్యదర్శి పరబ్రహ్మం పాల్గొన్నారు.

18 వ వార్డులో జూటూరు వెంకటేష్ విస్తృత ప్రచారం



ధర్మవరం రూరల్ అక్టోబర్ 27 సీమవార్త : ధర్మవరం పట్టణ మున్సిపల్ ఎన్నికల వేడి పీక్స్‌కు చేరింది. పట్టణంలోని 18వ వార్డు జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో నిలిచిన జూటూరు వెంకటేష్ మంగళవారం వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన వార్డులోని ప్రతి గల్లీలోనూ, ఇంటింటికీ తిరుగుతూ స్థానిక ఓటర్లను కలుసుకున్నారు. పార్టీ సిద్ధాంతాలను, గాజు గ్లాసు గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్తూ అలాగే మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పరిసే సుధాకర్ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు.ప్రజా సమస్యలే అజెండాగా ముందడుగు ప్రచారంలో భాగంగా జూటూరు వెంకటేష్ స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 18వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, తాగునీటి సరఫరా సరిగ్గా లేదని ప్రజలు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా జూటూరు వెంకటేష్ మాట్లాడుతూ.. వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు.వార్డులో అభివృద్ధి,తాగునీరు, పరిశుభ్రత మరియు డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఓటర్లకు హామీ ఇచ్చారు.మద్దతు పలికిన వార్డు ప్రజలు జూటూరు వెంకటేష్ చేపట్టిన ప్రచారానికి వార్డులోని మహిళలు, వృద్ధులు, యువత నుంచి విశేష స్పందన లభించింది. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే జనసేన పార్టీని, విద్యావంతుడైన జూటూరు వెంకటేష్‌ను ఆదరిస్తామని స్థానికులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చింతల భాస్కర్, కేత నరసింహ, చంద్రరోమా, నీలూరి మంజునాథ్ తో పాటు, జనసైనికులు మరియు వార్డు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీ జడ్ పీ టీ సీ అభ్యర్థి కలిపి నాగేంద్ర కు బీ ఫారం...



రొద్దం అక్టోబర్ 27(సీమ వార్త) రొద్దం మండల వైసీపీ జడ్ పీ టీ సీ అభ్యర్థి కలిపి నాగేంద్ర కి సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ చేతులు మీదుగా మంగళవారం పెనుకొండ లోని పార్టీ కార్యాలయం లో బీ ఫారం అందజేశారు.అందులో భాగంగా బాగ కష్టపడాలని భారీ మెజార్టీ తో గెలుపొందాలని, అందరూ కలిసి మెలసి కష్ట పడాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కన్వీనర్ తిమ్మయ్య, యన్. నారాయణ రెడ్డి,సీ. నారాయణ రెడ్డి,సుధాకర్ రెడ్డి, తురకలా పట్నం, రాము తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లిలో 6 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు

టి. సుండుపల్లె అక్టోబర్ 27సీమ వార్త సుండుపల్లి మండలంలోని మొత్తం 11 ఎంపీటీసీ స్థానాలకు గాను ఐదు స్థానాలు ఏకగ్రీవం కాగా, మిగిలిన ఆరు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఏకగ్రీవమైన స్థానాలు మినహా మిగిలిన ఆరు స్థానాల్లో ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

నల్లమాడ మండలంలో తుది ఎంపీటీసీ జాబితాలో 35 మంది ఎంపిక

26 మంది ఉపసంహరణ

నల్లమాడ :అక్టోబర్ 27 (సీమ వార్త): మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలకు గానుు35 మంది ఎంపీటీసీలను తుది జాబితాలో అధికార పూర్వకంగా ప్రకటించడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజశేఖర్ రెడ్డి,ఎంపీడీవో అంజినప్ప తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అక్టోబర్ 27వ తేదీ ఉపసంహరణ కార్యక్రమంలో 26 మంది ఉపసంహరించుకోవడం జరిగిందని వారు తెలిపారు. మొత్తం తుది జాబితాలో పార్టీల వారీగా వెళితే వైఎస్ఆర్సిపి-12 మంది, టిడిపి-12 మంది,బిజెపి ఒకరు,ఇండిపెండెంట్-10 మంది,35మంది తుది జాబితాలో ఉన్నారని వివరించారు.

టీడీపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల ఇంటింటి ప్రచారం

కూటమి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థన



బొమ్మనహాల్, అక్టోబర్ 27 (సీమవార్త): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో టీడీపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులు మంగళవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, గ్రామాల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో తమకు మద్దతు తెలిపి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా గ్రామాల్లో ప్రజలను నేరుగా కలుసుకున్న అభ్యర్థులు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీ, వీధిలైట్లు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో జడ్పీటీసీ అభ్యర్థి కొత్తపల్లి మహేంద్ర, ఎంపీటీసీ అభ్యర్థి కొత్తపల్లి బాబురావుతో పాటు సీనియర్ నాయకులు పి. అనిల్, పి. నాగరాజు, వన్నూరుస్వామి, లోకేష్, దివాకర్, రామకృష్ణ, కొత్తపల్లి అరుణ్, ఉప్పర రవి, శ్రీనివాసులు, రమేష్, సుమన్, మురళి, రెడ్డిమాసి వెంకటేశులు, కొత్తపల్లి రమేష్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వాహన పర్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి



అమరాపురం అక్టోబర్ 27 సీమవార్త మండలంలోని జడ్పిటిసి మరియు ఎంపీటీసీలకు వాహన పర్మిషన్ల కోసం దరఖాస్తులను ఆర్డీవో కార్యాలయంలో స్వీకరించనున్నట్లు అమరాపురం తహసిల్దార్ బి హనుమంతు తెలిపారు .స్థానిక సంస్థల ఎన్నికలు 2026 సందర్భంగా వాహన పర్మిషన్ కోసం బుధవారం నుండి మడకశిర ఆర్డీవో కార్యాలయములో దరఖాస్తుతో పాటుగా ఈ క్రింద కనపరిచిన రికార్డులను అందజేయవలెనని తెలుపడమైనది .దరఖాస్తు వాహన యజమాని యొక్క ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, వాహన డ్రైవర్ యొక్క లైసెన్స్ కార్డుతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు,అభ్యర్థి యొక్క ఆధార్ కార్డు నకలు తోపాటు పోలీస్ శాఖ నుండి ఎన్ ఓ సి తీసుకొని రావాలని ఆయన కోరారు.

చోళసముద్రం ఎంపీటీసీ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డికి బీ-ఫామ్ అందజేత



లేపాక్షి అక్టోబర్ 27 సీమ వార్త : హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నంద మూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు లేపాక్షి మండల పరిధిలోని చోళ సముద్రం ఎంపీటీసీ స్థానానికితెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చోళసముద్రం ప్రభాకర్ రెడ్డికు బీ-ఫామ్ అంద జేశారు.ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు డాక్టర్ సురేంద్ర చేతుల మీదుగా టీడీపీ పార్టీ లేపాక్షి మండల కన్వీనర్ అబిలాష్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డైరెక్టర్ ఈ. జయప్ప సమక్షంలో మండ లంలో ఉన్న ఎంపీ టీసీ అభ్యర్థులకు బీ-ఫామ్ లు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ సురేంద్ర నాయ కులకు, అభ్యర్థికి ఎన్నికల సంద ర్భంగా అవసరమైన సూచనలు చేశారు. ఎన్నికల్లో మెజారిటీ సాధించి విజయం సాధించాలని, ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ ఆశీస్సులు పొందా లని ఆకాంక్షించారు.

జేసీ అస్మిత్ అభివృద్ధికి ఫిదా.. పోటీ నుంచి తప్పుకున్న 16వ వార్డు వైసీపీ అభ్యర్థి

ఎవరి బలవంతం లేదు, స్వచ్ఛందంగానే తప్పుకున్నా - వీడియో రిలీజ్ చేసిన బట్ట రాజేశ్వర రావు



తాడిపత్రి అక్టోబర్ 27 సీమవార్త: తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల వేళ వైసీపీకి మరో షాక్ తగిలింది. 16వ వార్డు వైసీపీ కౌన్సిలర్ అభ్యర్థి బట్ట రాజేశ్వర రావు ఎన్నికల పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు సంచలన ప్రకటన చేశారు. ఈ మేరకు ఆయన స్వయంగా వీడియో రిలీజ్ చేశారు. ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి తాడిపత్రి పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు చూసి తాను ముగ్ధుడయ్యానని, ఆయన నాయకత్వంలోనే తాడిపత్రి అభివృద్ధి సాధ్యమని నమ్మి పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు వెల్లడించారు. తన నిర్ణయం వెనుక ఎవరి బలవంతం గానీ, బెదిరింపులు గానీ, ఒత్తిడి గానీ లేదని, పూర్తిగా తన స్వచ్ఛంద నిర్ణయమేనని ఆయన స్పష్టం చేశారు. తనకు ఎలాంటి ప్రలోభాలు కూడా ఎవరూ చూపలేదని తెలిపారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తక్కువ సమయంలోనే జేసీ అస్మిత్ రెడ్డి తాడిపత్రిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్య పరిష్కారం, పారిశుధ్యం విషయంలో గణనీయమైన మార్పు వచ్చిందని బట్ట రాజేశ్వర రావు అన్నారు. 16వ వార్డు వైసీపీ అభ్యర్థి పోటీ నుంచి తప్పుకోవడంతో ఆ వార్డులో టీడీపీకి ఏకపక్షంగా మారినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో టీడీపీ 31 వార్డులు కైవసం చేసుకుంది. ప్రత్యర్థి లేకపోవడంతో 16వ వార్డుతో సహా టీడీపీకి 31 వార్డుల్లో ఏకపక్ష విజయం దక్కినట్లైందని టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి.

జెడ్పీటీసీగా బచ్చల వీరప్రతాప్‌కు అధికారిక గుర్తింపు



ప్రొద్దుటూరు, అక్టోబర్ 27, (సీమవార్త): ప్రొద్దుటూరు మండల జెడ్పీటీసీ స్థానానికి ఏకగ్రీవంగా ఎన్నికైన యువ నాయకుడు బచ్చల వీరప్రతాప్ కడప జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డి, నాయకులు నంద్యాల కొండారెడ్డి, తోట మహేశ్వరరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బచ్చల వీరప్రతాప్‌కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. జెడ్పీటీసీ స్థానానికి ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం ధ్రువీకరణ పత్రాన్ని అందుకోవడంతో ఆయన అనుచరులు, మద్దతుదారుల్లో ఆనందం వ్యక్తమైంది.

మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విస్తృత ప్రచారం..

- సుడిగాలి ప్రచారం చేస్తున్న వైఎస్ఆర్సిపి చైర్మన్ అభ్యర్థి షాజియా, నియోజకవర్గ ఇన్చార్జ్ టి ఎన్ దీపికమ్మ.





- హిందూపురం: అక్టోబర్ 27 సీమ వార్త. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో వైఎస్ఆర్సిపి చైర్మన్ అభ్యర్థి షాజియా,వార్డు కౌన్సిలర్ల గెలుపు కోసం మంగళవారం సుడిగాలి ప్రచారం చేశారు. పట్టణంలోని 28వ కౌన్సిలర్ అభ్యర్థి చైత్ర,38 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నాగేంద్ర కుమార్, 31 వార్డ్ కౌన్సిలర్ సబితా రెడ్డి, 45 వ వార్డు అపర్ణ చంద్రశేఖర్ రెడ్డి ల గెలుపు కోసం అయావార్డులో గుమ్మనంగా ఇంటింటి ప్రచారం చేశారు. ఆయా వార్డుల్లో వైఎస్ఆర్సిపి వార్డు అభ్యర్థులతో కలిసి ఆ ప్రాంతాలలో విస్తృత ప్రచారం చేస్తూ, ప్రజలతో మమేకమవుతూ వైఎస్ఆర్సిపి అభ్యర్థులను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు.వైఎస్ఆర్సిపి తోనే పట్టణ వార్డుల అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పింది చెప్పినట్లు చేసే పార్టీ వైఎస్ఆర్ సీపీ లేని ఓటర్లకు తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అభివృద్ధి మంత్రంగా అమరాపురం ఎంపిటిసి 2 విస్తృత ప్రచారం



అమరాపురం అక్టోబర్ 27 ప్రభాత వార్త మండల కేంద్రంలోని ఎంపీటీసీ 2 తెలుగుదేశం పార్టీ తరపున బరిలో ఉన్న మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం పి టి సి 2 అభ్యర్థి ఎం నాగరాజ్ తన విజయం కోసం అభివృద్ధి మంత్రాన్ని ప్రజలకు వివరిస్తూ తన ప్రచారాన్ని మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలో నిర్వహించారు. య ఇంటింటికి వెళ్లి విస్తృత ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. అమరాపురం అభివృద్ధి సాధించాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా మండల జడ్పిటిసి గా పోటీ చేస్తున్న శివరుద్రప్పకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా యువ నాయకులు కోరారు. ముఖ్య నాయకులతో పాటు కూటమి టిడిపి నాయకులు కార్యకర్తల సమక్షంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లారు. పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు. మడకశిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించడంతోపాటు భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మార్కెట్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, సిద్దేశ్, హనుమంతు, యోగానంద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం, ప్లాస్టిక్ నియంత్రణతో పర్యావరణ పరిరక్షణ



ప్రొద్దుటూరు, అక్టోబర్ 27, (సీమవార్త): పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఉపవిద్యాశాఖ అధికారి శివప్రసాద్ అన్నారు. స్థానిక ఎద్దుల వెంకటసుబ్బమ్మ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రాజెక్ట్ గ్రీన్ వారియర్స్ కార్యక్రమంలో భాగంగా టీమ్ మందలనేని చరణ్ తేజ ట్రస్ట్, ఆదరణ సేవా సంస్థ, మీకోసం సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ పుట్టినరోజున మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, ప్లాస్టిక్ కవర్లు, సీసాల వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత వస్తువులను ఉపయోగించాలని సూచించారు. నీటి పొదుపు, ఇంకుడు గుంతల ఆవశ్యకతను వివరించారు. అనంతరం విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించి, క్లాత్ బ్యాగులను ఆవిష్కరించి, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ భాస్కర్, ఆదరణ సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ, మీకోసం సేవా సంస్థ అధ్యక్షుడు పుల్లగూర విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపిటిసి అభ్యర్థి విజయం కోసం యువ నాయకుల విస్తృత ప్రచారం



అమరాపురం అక్టోబర్ 27 ప్రభాత వార్త మండల కేంద్రంలోని ఎంపీటీసీ 1 తెలుగుదేశం పార్టీ తరపున బరిలో ఉన్న అభ్యర్థి రాఘవేంద్ర విజయం కోసం పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కే ఎన్ ఎం శివకుమార్ యాదవ్, టిడిపి యువ నాయకుడు కే ఎన్ ఎం సురేష్ యాదవ్ లు ఇంటింటికి వెళ్లి విస్తృత ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. అమరాపురం అభివృద్ధి సాధించాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా మండల జడ్పిటిసి గా పోటీ చేస్తున్న శివరుద్రప్పకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా యువ నాయకులు కోరారు. ముఖ్య నాయకులతో పాటు కూటమి టిడిపి నాయకులు కార్యకర్తల సమక్షంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లారు. పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు. మడకశిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించడంతోపాటు భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరించారు

ఎంపీటీసీ ఎన్నికల బరిలో 32 మంది అభ్యర్థులు

లేపాక్షి అక్టోబర్ 27 సీమ వార్త : మండలంలోని 13 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ ప్రక్రియ ముగియడంతోపాటు నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 32 మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు మంగళవారం వెల్లడించారు. ఇందులో తెలుగుదేశం పార్టీ తరపున 13 మంది, వైఎస్ఆర్సిపి పార్టీ నుండి 13 మంది, జనసేన పార్టీ నుండి ఇద్దరు, భారతీయ జనతా పార్టీ నుంచి ఇద్దరు, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలియజేశారు. కాగా ఎంపీటీసీ స్థానాలు మొత్తం 70 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని.. ఇందులో 38 మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నారని.. పోటీలో 32 మంది అభ్యర్థులు పిలవడం జరిగిం దని ఎన్నికల అధికారులు తెలిపారు.

ప్రతి బిడ్డ భద్రత అత్యవసరం - న్యాయమూర్తి వి.మాదేశ్.



పావగడ: అక్టోబర్ 27 సీమ వార్త పావగడ: దేశంలోని ప్రతి బిడ్డ సురక్షితంగా ఉండాలి, విద్యకు దూరం కాకూడదు, బాలల హక్కులను కాపాడాలనే ఉద్దేశంతో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, కర్ణాటక రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సురక్షిత బాల్య అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ న్యాయమూర్తి వి.మాదేశ్ తెలిపారు.పట్టణంలోని ప్రభుత్వఇంటర్ కళాశాలలో తాలూకా న్యాయ సేవా సమితి, న్యాయవాదుల సంఘం, ప్రభుత్వ ఇంటర్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సురక్షిత బాల్య అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 18 ఏళ్ల లోపు విద్యార్థులు ఎవరి నుంచైనా వేధింపులకు గురైతే వెంటనే ప్రిన్సిపాల్ లేదా ప్రధానోపాధ్యాయులకు సమాచారం ఇచ్చి సమస్యను పరిష్కరించుకోవచ్చని సూచించారు. సినిమాల్లో చూపించినట్లు జీవితం ఉండదు, సినిమా రీల్ జీవితం, మనది రియల్ జీవితం. సినిమాల ప్రభావానికి లోనై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని విద్యార్థులను హెచ్చరించారు. ప్రధాన సివిల్ న్యాయమూర్తి సి.ఎన్.మునిరత్నమ్మ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన జీవితం, క్రమబద్ధమైన చదువు ద్వారానే ఉత్తమ జీవితాన్ని నిర్మించుకోవడం సాధ్యమని, ఇటీవల బాలికలపై అనేక చోట్ల దౌర్జన్యాలు జరుగుతున్నాయని, సోషల్ మీడియా విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు సివిల్ న్యాయమూర్తి పల్లవి, ప్యానెల్ న్యాయవాది దివ్య, న్యాయవాదుల సంఘ కార్యదర్శి హెచ్.చంద్రప్ప, ప్రిన్సిపాల్ రామకృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీనరసమ్మ తదితరులు హాజరయ్యారు.

నేడు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నియోజకవర్గ పర్యటన



మడకశిర అక్టోబర్ 27 సీమ వార్త నియోజకవర్గ పరిధిలోని అగళి మండలంలో బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా అగలి మండలం తెలుగుదేశం పార్టీ తరపున జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రమీల నరసింహమూర్తి, అగలి మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎంపీటీసీ సభ్యులకు మద్దతుగా ప్రచారంలో పాల్గొనడానికి మడకశిర శాసనసభ్యులు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పే స్వామి బుధవారం ఉదయం 10 గంటలనుండి అగలి మండల వ్యాప్తంగా పర్యటనుంచనున్న కార్యక్రమాల వివరాలు మండల కన్వీనర్ తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచు యాదవ్, ఎంపీటీసీ అభ్యర్థి కనక లక్ష్మీ రాజన్న, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, యూనిట్ ఇన్చార్జ్ శివన్న తెలిపారు. ముందుగా హళ్లికేరా . ఇనగలూరు,. మధుడి , కోమరేపల్లి, ఆలుడి, నరసంభూది,. బ్యాదిగేర, హెచ్.డి. హళ్లి,ఇరిగేపల్లి, అగళి ,ఆర్.జి. హళ్లి, కోడిపల్లి, రమనపల్లి, పంచాయతీ పరిధిలోని గ్రామాలలో ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జడ్పీటీసీ అభ్యర్థి ప్రమీల మరియు ఎంపీటీసీ ల విజయానికి కృషి చేయాలని మాజీ జడ్పిటిసి ఉమేష్ తెలిపారు.

40వ వార్డులో వైసీపీ అభ్యర్థి ధనలక్ష్మి ప్రచారం



హిందూపురం: అక్టోబర్ 27 సీమ వార్త. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 40వ వార్డు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ధనలక్ష్మి జోరుగా ప్రచారం నిర్వహించారు. వార్డులోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొంటూ ఓటర్ల మద్దతు కోరారు.ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేవని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాలన్నీ నిలిచిపోయాయని ఆరోపించారు. తనను గెలిపిస్తే వార్డులోని సమస్యలకు ముందుగా తాత్కాలిక పరిష్కార చర్యలు చేపడతానని తెలిపారు. అనంతరం ఆయా సమస్యలను మున్సిపల్ కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

రెడ్డిపల్లెలో మహిళలకు ఉపాధి బాటలు

..ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం

...మహిళలు స్వయం ఉపాధి సాధించాలి...డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడులి



నల్ల మాడ అక్టోబర్ 27 సీమ వార్త. నల్లమాడ మండలం రెడ్డిపల్లె గ్రామంలో ఏకల్ గ్రామోత్థాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెడ్డిపల్లె వైఎస్సార్ సర్కిల్--వంకరకుంట రోడ్డులోని కోటర్స్‌లో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సబ్ సెంటర్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగభూషణ్, కోఆర్డినేటర్ గురివిరెడ్డి, టైలరింగ్ శిక్షకురాలు ఈశ్వరమ్మ, సమితి సభ్యుడు, పాఠశాల ఉపాధ్యాయుడు ఆంజనేయులు, శిక్షణార్థులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమంతో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ నాగభూషణ్ మాట్లాడుతూ మహిళలు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. శిక్షణ పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. కోఆర్డినేటర్ గురివిరెడ్డి మాట్లాడుతూ వివిధ రకాల టైలరింగ్ డిజైన్లలో శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీ ఇంటి ఆడ బిడ్డగా ఆదరించండి...

టీడీపీ అభ్యర్థి ప్రమీల రవి.



పెనుకొండ అక్టోబర్ 23 సీమవార్త.మీ ఇంటి ఆడ బిడ్డ గా అదరించి ఓటు వేయాలని 20వార్డు కూటమి అభ్యర్థి ప్రమీలరవి మంగళవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ తాను రాజకీయాలకు కొత్త అని మీ బిడ్డగా ఆశీర్వదించాలన్నారు. తనను గెలిపిస్తే 20వ వార్డ్ ను సమగ్రంగా అభివృద్ధి చేస్తానన్నారు. ప్రచారంలో తనకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. ఓటర్లు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని... మంత్రి సవిత సహకారంతో టికెట్ లభించినదన్నారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి హరీష్ బాబు విస్తృత ప్రచారం.

సైకిల్, కమలం గుర్తులకు ఓటేయండి.

ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించండి, హరీష్ బాబు పిలుపు.





ధర్మవరం అక్టోబరు 27 సీమ వార్త : ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ప్రజల మద్దతు కూడగట్టే లక్ష్యంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు మంగళవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ధర్మవరం మున్సిపాలిటీ చైర్మన్ పదవికి తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్న పరిశే సుధాకర్‌తో పాటు, వివిధ వార్డుల్లో పోటీ చేస్తున్న ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతుగా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 9వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి తులసి దాస్, 10వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి గుద్దిటి శివప్రసాద్, 16వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి కృష్ణాపురం రజియా బేగం, 6వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి వడిత్య సోమ్లా నాయక్, 43వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి శంకరప్పస్వామిలతో కలిసి ఆయా వార్డుల్లో హరీష్ బాబు పర్యటించారు. స్థానిక ప్రజలను కలుసుకుంటూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల్లోకి వెళ్లాలని హరీష్ బాబు పిలుపునిచ్చారు. చైర్మన్ అభ్యర్థి పరిశే సుధాకర్‌కు సైకిల్ గుర్తుపై, టిడిపి కౌన్సిలర్ అభ్యర్థుల సైకిల్ గుర్తుపై అలాగే బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులకు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి, తమ పరిధిలోని అభ్యర్థుల విజయానికి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ప్రజలు తమ మద్దతు తెలియజేసి ఎన్నికల్లో విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడ్స్ వాహనం నుంచి పడి వ్యక్తి మృతి.



పావగడ: అక్టోబర్ 27 సీమ వార్త పావగడ:: తాలూకాలోని పళవల్లి సమీపంలో మంగళవారం గూడ్స్ వాహనం నుంచి పడి వ్యక్తి మృతి చెందాడు. బీహార్ రాష్ట్రం జహనాబాద్ జిల్లా ఆదంపూర్‌కు చెందిన ప్రదీప్ దాస్ (38) మృతుడు. మధుగిరి తాలూకా చంద్రబావి నుంచి బూపూరు తండాకు లగేజీ వాహనంలో గ్రానైట్ తరలిస్తున్నారు. పళవల్లి గ్రామం వద్ద వాహనం వేగంగా హంప్ ఎక్కడంతో వాహనంలో కూర్చున్న వ్యక్తి కిందపడ్డాడు. తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. ఈ మేరకు పావగడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

ఎన్నికుంట మండల జడ్పిటిసి కూటమి అభ్యర్థిగా కసేట్టి శివమ్మ...



నంబులపూలకుంట:అక్టోబర్ 27 (సీమవార్త):నంబులపూలకుంట మండల జడ్పిటిసి కూటమి అభ్యర్థిగా కసేట్టి శివమ్మ కు భాజపా పార్టీ బి ఫారమ్ అందజేసినట్లు కూటమి నాయకులు తెలిపారు. మండల జడ్పిటిసి కూటమి అభ్యర్థి కసేట్టి శివమ్మ గెలుపు కోసం కూటమి నాయకులు, కార్యకర్తలు మమేకముతో 14 గ్రామపంచాయతీలో విస్తృతంగా ప్రచారం చేసే కార్యక్రమం నేటి నుంచి ప్రారంభిస్తామని కూటమి నాయకులు తెలిపారు. 9 ఎంపీటీసీ స్థానాలు ఒక జడ్పిటిసి స్థానాన్ని గెలుపే లక్ష్యంగా తీసుకొని విజయం సాధిస్తామని కూటమి నాయకులు ధీమా వ్యక్తం చేశారు. కూటమి జెడ్పిటి అభ్యర్థి గెలుపుకు ప్రతి ఓటరు ఓట్లు వేసి విజయం అందిస్తే మండలాన్ని అభివృద్ధి చెందే విధంగా, ప్రజా సమస్యలు తక్షణం స్పందించే బాధ్యత తీసుకుంటామన్నారు, పేద ప్రజలందరికీ అందుబాటులో ఉండి సమస్యల పైన ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం మార్గం చూపుతామని కూటమి జెడ్పిటిసి అభ్యర్థి భర్త కసేట్టి రామ్మోహన, కూటమి నాయకులు పేర్కొన్నారు.

బరిలో నిలిచి.. ఏకగ్రీవంగా గెలిచి.. తాడిపత్రి 28వ వార్డులో శరత్ బాబు రికార్డు

తొలిసారి రాజకీయాల్లోకి వచ్చి తొలి ప్రయత్నంలోనే విజయం - అవకాశం ఇచ్చిన జేసీ ఫ్యామిలీకి ధన్యవాదాలు తెలిపిన శరత్ బాబు



తాడిపత్రి, అక్టోబర్ 27 సీమవార్త: తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ తొలి బోణీ కొట్టింది. పట్టణంలోని 28వ వార్డులో టీడీపీ అభ్యర్థి శరత్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 28వ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయగా ఆయనకు పోటీగా ఎవరూ నామినేషన్లు వేయలేదు. దీంతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన వెంటనే ఎన్నికల అధికారులు శరత్ బాబును ఏకగ్రీవంగా విజేతగా ప్రకటిస్తూ డిక్లరేషన్ పత్రం అందజేశారు.

తొలి ప్రయత్నంలోనే విజయం:
మొదటిసారి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన శరత్ బాబు తొలి ప్రయత్నంలోనే కౌన్సిలర్ గా ఏకగ్రీవంగా గెలిచి రికార్డు సృష్టించారు. ఇది తనపై నమ్మకంతో అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిల ఆశీస్సుల వల్లే సాధ్యమైందని ఆయన తెలిపారు. వార్డు అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని శరత్ బాబు హామీ ఇచ్చారు. ఏకగ్రీవం సందర్భంగా టీడీపీ శ్రేణులు, వార్డు ప్రజలు శరత్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

జమ్మనపల్లి గ్రామంలో ఘనంగా కూటమి ఎన్నికల ప్రచారం

శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి ఆశీస్సులతో విజయమే లక్ష్యంగా ముందుకు!

మడకశిర అక్టోబర్ 27 సీమ వార్త స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు నాయకత్వంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆశీస్సులతో మంగళవారం మండల పరిధిలోని గౌడనహల్లి గ్రామ పంచాయతీ జమ్మనపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీదేవి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తురకవండ్లపల్లి, గ్రామంలో కూటమి జడ్పీటీసీ అభ్యర్థి గుండుమల చంద్రప్ప , ఎంపీటీసీ అభ్యర్థి అనురాధ , విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం చేపట్టి ప్రజల సంక్షేమం గ్రామాభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మర్రికొమ్మదిన్నెలో వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచారం.... కూటమి ప్రభుత్వంపై హరీష్ రెడ్డి విమర్శలు.....





నంబులపూలకుంట:అక్టోబర్ 27 (సీమవార్త):నంబులపూలకుంట మండలంలోని మర్రికొమ్మదిన్నె గ్రామ పంచాయతీలో వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థి ముసలి రెడ్డి గారి అనురాధమ్మ, ఎంపీటీసీ అభ్యర్థి వేడి గింజల వనజ విజయమే లక్ష్యంగా మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు యువ పారిశ్రామికవేత్త హరీష్ రెడ్డి, బాలకృష్ణ నాయుడు, రాఘవ, చెన్న కృష్ణారెడ్డి, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొని అభ్యర్థులకు మద్దతుగా గ్రామంలో ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకుడు యువ పారిశ్రామికవేత్త హరీష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసపూరిత విధానాలతో పాలన సాగిస్తోందని ఆరోపించారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి విషయంలో ప్రభుత్వం తన బాధ్యతలను విస్మరించిందని ఆయన అన్నారు. గ్రామాలలో ప్రజల సమస్యలను తెలుసుకుని వారి తరపున పనిచేసే అభ్యర్థులను ఎన్నుకోవాల్సిందిగా ఓటర్ల పై ఉందని తెలిపారు. వైఎస్ఆర్సిపి అభ్యర్థులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తారని పేర్కొంటూ జడ్పిటిసి అభ్యర్థి అనురాధమ్మ, ఎంపీటీసీ అభ్యర్థి వేడిగింజల వనజలను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్సిపి అభ్యర్థులకు మద్దతు తెలపాలని యువ పారిశ్రామికవేత్త హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి పార్టీ బలోపేతానికి పనిచేయాలని సూచించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆదిరెడ్డి, తిరుమల నాయుడు, అల్లా బకాష్, వెంకటేష్, ఓబుల్ రెడ్డి, తదితర స్థానిక నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



టి సుండుపల్లె అక్టోబర్ 27సీమ వార్త మండల పరిధిలోని ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 14విభాగంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న ఖో ఖో పోటీలకు సుండుపల్లె మండల పరిదిలోని గుంతరాచపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయినట్లు ఆపాఠశాల పి డి రామ మోహన్ తెలిపారు. కడపలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ఖో ఖో అండర్ 14విభాగంలో జరిగిన బాల బాలికల పోటీలలో గుంతరాచపల్లె పాఠశాలకు చెందిన కె భార్గవి,జి హేమంత్ రాజులు తమ ప్రతిభను కనబరచడంతో రాష్ట్ర జట్టు ఎంపికల సెలెక్టర్లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికచేసినట్లు పి డి పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలు నవంబర్ నెలలో ఏలూరు లో జరగనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయిన విద్యార్థులు భార్గవి, హేమంత్ రాజులను, పి డి రామమోహన్ లను పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు,ఉపాధ్యాయులు అభినందించారు.

పది పది జీపీఏలతో మెరిసిన ఆర్టీడీ విద్యార్థులు



ప్రొద్దుటూరు, అక్టోబర్ 27, (సీమవార్త): యోగి వేమన విశ్వవిద్యాలయం డిగ్రీ మొదటి సంవత్సరం రెండో సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో ప్రొద్దుటూరులోని రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు గుర్తింపు తీసుకొచ్చారు. బీఎస్సీ బయోటెక్నాలజీ విభాగంలో అఫీఫా సుల్తానా, నౌస్మిన్ భాను, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్‌లో ఏ. భవ్యశ్రీ 10/10 జీపీఏ సాధించి సత్తా చాటారు. బయోటెక్నాలజీలో ద్రువిత యాదవ్, ఎస్.జె. హుమేర, ఎస్. సమీరా, కంప్యూటర్ సైన్స్‌లో పి. ధనలక్ష్మి, ఎస్. ఫౌజియా 9.63 జీపీఏ పొందారు. బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్‌లో జి. భవాని 9.63, ఎన్.ఎస్. అబ్దుల్ హమీద్ 9.13 జీపీఏ సాధించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ టి. చంద్రశేఖర్ రెడ్డి, కరస్పాండెంట్ ఎల్. తరుణేంద్ర శేఖర్, వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్. వెంకటేశ్వర రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

ఉద్దేహాల్లోఎంపీటీసీ అభ్యర్థి రజినీ కుమారి ఇంటింటి ప్రచారం



బొమ్మనహాళ్, అక్టోబర్ 27 (సీమవార్త): బొమ్మనహాళ్ మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి జి. రజినీ కుమారి జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల సమస్యలను తెలుసుకుంటూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రభుత్వ పథకాలతో ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో నవీన్, సైకిల్ షాప్ హనుమంతు, వన్నూరుస్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు మండలంలో ఏకగ్రీవాల జోరు.. 23 ఎంపీటీసీ స్థానాలు ఖరారు



ప్రొద్దుటూరు, అక్టోబర్ 27, (సీమవార్త): కడప జిల్లా ప్రొద్దుటూరు మండలంలో ఎంపీటీసీ స్థానాలకు జరిగిన ఎన్నికల ప్రక్రియలో 24 స్థానాలకు గాను 23 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో తెలుగుదేశం పార్టీకి చెందిన 20 మంది, జనసేన పార్టీకి చెందిన ముగ్గురు అభ్యర్థులు ఉన్నారు. వీరంతా ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి డిక్లరేషన్ ఫారాలను అందుకున్నారు. మండలంలోని తాళ్లమాపురం ఎంపీటీసీ స్థానంలో మాత్రం పోటీ కొనసాగుతోంది. ఈ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థి సిగినేని సుబ్బమ్మ, జనసేన అభ్యర్థి వీరం మౌనిక పోటీలో ఉండటంతో అక్కడ ఎన్నిక నిర్వహించాల్సి ఉంది. దీంతో మండలంలోని మొత్తం 24 ఎంపీటీసీ స్థానాల్లో 23 చోట్ల ఏకగ్రీవ ఎన్నికలు పూర్తికాగా, మిగిలిన ఒక్క స్థానంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.


ఓటు వేయండి....మీ రుణం తీర్చుకుంటా.

:-కౌన్సిలర్ అభ్యర్థి బాబుల్ రెడ్డి.



సీమవార్త అక్టోబర్ 26 సీమవార్త. ఓటు వేయండి.... మీ రుణం తీర్చుకుంటా మమ్ములను ఆశీర్వదించండి.. మీ సమస్యల పరిష్కారానికి మా వంతు కృషి చేస్తూ మీ రుణం తీర్చుకుంటామని కౌన్సిలర్ అభ్యర్థి బాబుల్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం 17వవార్డులో టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి,ప్రజలకు సంక్షేమ పథకాలు సాధ్యమవుతాయన్నారు. మంత్రి సవిత కృషితో మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు..ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల సైకిల్ గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో లువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రాజుపాలెం మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలు ఏకగ్రీవం



రాజుపాలెం, అక్టోబర్ 27, (సీమవార్త): రాజుపాలెం మండలంలో ఎంపీటీసీ స్థానాలతో పాటు జెడ్పీటీసీ స్థానానికి కూడా అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జెడ్పీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఉప్పలపాటి గురువయ్య కడప జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డి, నాయకులు నంద్యాల కొండారెడ్డి, తోట మహేశ్వరరెడ్డి, ప్రొద్దుటూరు మండల జెడ్పీటీసీగా ఎన్నికైన బచ్చల వీరప్రతాప్ తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు. మరోవైపు, రాజుపాలెం మండల ప్రజా పరిషత్ పరిధిలో పలువురు ఎంపీటీసీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి మల్ రెడ్డి, ఎంపీడీవో సురేష్ బాబు, తహసీల్దార్ హరినాథరెడ్డి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (ఎన్నికల నిర్వహణ) నియమాలు--2006లోని నియమం 16 ప్రకారం ఫలితాలను ప్రకటించినట్లు తెలిపారు. ఏకగ్రీవమైన వారిలో టీడీపీకి చెందిన బంగ్లా షేవీస్, ప్రమీల బోడెద్దుల, ప్రభావతి మద్దా, నాగయ్య నాయుడు నేలకుర్తి, లక్ష్మీదేవి ధనిరెడ్డి, వెంకట భాస్కర్ రెడ్డి నారు, ఉస్సేనమ్మ రాజుపాలెం, జనసేనకు చెందిన సంజమ్మ పెద్దమ్మిగాల్ల, బీజేపీకి చెందిన తులసి ఈశ్వర రెడ్డి నల్లదిమ్మ ఉన్నారు.

ఎంపీటీసీ ఎన్నికల బరిలో 22 మంది అభ్యర్థులు.....

ఉపసంహరణతో ఖరారైన పోటీ....

గాండ్లపెంట అక్టోబర్ 27 సీమ వార్త..... మండలంలో ఎంపీటీసీ ఎన్నికల పోటీకి సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ మంగళవారం ముగిసింది. మండలంలోని ఏడు ఎంపీటీసీ స్థానాలకు మొత్తం 44 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, ఉపసంహరణ అనంతరం 22 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచినట్లు ఎన్నికల అధికారి మోహన్ రామ్ తెలిపారు. బరిలో నిలిచిన అభ్యర్థుల్లో వైఎస్సార్‌సీపీ తరపున ఏడుగురు, తెలుగుదేశం పార్టీ తరపున ఏడుగురు ఉన్నారు. వీరితో పాటు నలుగురు స్వతంత్ర అభ్యర్థులు, జనసేన పార్టీ నుంచి ఒకరు, సీపీఐ నుంచి ఒకరు, కాంగ్రెస్ పార్టీ నుంచి ఒకరు పోటీలో ఉన్నట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు. దీంతో మండలంలో స్థానిక ఎన్నికల సందడి మరింత పెరిగింది. అభ్యర్థులు తమకు అనుకూలంగా ఓటర్ల మద్దతు కూడగట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఎంపీటీసీ స్థానాలవారీగా గాండ్లపెంటలో వైఎస్సార్‌సీపీ తరపున మొకిర బేగం, టీడీపీ తరపున సల్మా; మల్లమీదపల్లిలో వైఎస్సార్‌సీపీ తరపున కళావతి, టీడీపీ తరపున హరిప్రసాద్; గుడ్డువెలగలలో వైఎస్సార్‌సీపీ తరపున బి. రవీంద్ర నాయక్, టీడీపీ తరపున గోపాల్ నాయక్; కటారుపల్లిలో వైఎస్సార్‌సీపీ తరపున హేమావతి, టీడీపీ తరపున అంజనమ్మ; సోమయాజులపల్లిలో వైఎస్సార్‌సీపీ తరపున కిష్టప్ప, టీడీపీ తరపున కాంతమ్మతో పాటు స్వతంత్ర అభ్యర్థిగా వెంకటరమణ బరిలో నిలిచారు. వేపరాలలో వైఎస్సార్‌సీపీ తరపున కవిత, టీడీపీ తరపున సంధ్యారాణి; చామాల గొంది వైఎస్సార్‌సీపీ తరపున ఆస్మాభి, టీడీపీ తరపున ఈశ్వరమ్మ, సీపీఐ తరపున పద్మావతమ్మ, జనసేన తరపున రత్నమ్మ, కాంగ్రెస్ తరపున భాగ్యవతి ఎన్నికల బరిలో నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణ ముగియడంతో అభ్యర్థులు ఎన్నికల ప్రచారంపై దృష్టి సారించనున్నారు. గ్రామాల్లో ఓటర్లను కలుస్తూ తమకు మద్దతు ఇవ్వాలని కోరేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు కొనసాగిస్తున్నారు.

సుండుపల్లిలో ఐదు ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం.. ఆరు చోట్ల పోటీ

19 మంది అభ్యర్థులు బరిలో..

విపరాలు వెల్లడించిన రిటర్నింగ్ అధికారి శివప్రసాద్

టి. సుండుపల్లె, అక్టోబర్ 27సీమ వార్త మండల పరిధిలోని మొత్తం 11 ఎంపీటీసీ స్థానాలకు గాను ఐదు స్థానాలు ఏకగ్రీవం కాగా, మిగిలిన ఆరు స్థానాల్లో ఎన్నికలు జరగనున్నట్లు రిటర్నింగ్ అధికారి శివప్రసాద్ తెలిపారు. మంగళవారం నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణల అనంతరం ఏకగ్రీవమైన స్థానాలు, పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను వెల్లడించారు.మండలంలో ఏకగ్రీవమైన ఐదు ఎంపీటీసీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన జి.రెడ్డివారిపల్లెకు చెందిన చప్పిడి రమేష్ నాయుడు, పొలిమేరపల్లికి చెందిన వినీత, సోరంవారిపల్లికి చెందిన నాగార్జున, మడితాడు-2కు చెందిన ఖాదర్ వలీ, జనసేన పార్టీకి చెందిన సలీములా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.మిగిలినమాచిరెడ్డిగారిపల్లె, ముడుంపాడు, పెద్దినేనికాలువ, రాయవరం, తిమ్మసముద్రం, బాగంపల్లి ఎంపీటీసీ స్థానాల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆరు స్థానాల్లో మొత్తం 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు వెల్లడించారు.ఎన్నికలు జరగనున్న ఆరు స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా పోటీకి సిద్ధమయ్యారు. దీంతో ఆయా స్థానాల్లో ఎన్నికల పోటీ కొనసాగనుంది. ఐదు స్థానాలు ఏకగ్రీవం కావడంతో మిగిలిన ఆరు స్థానాల్లో జరిగే ఎన్నికలపై స్థానికంగా ఆసక్తి నెలకొంది.మండలంలోని ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఏకగ్రీవమైన స్థానాలకు సంబంధించిన ప్రక్రియతో పాటు మిగిలిన స్థానాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.

ఆడుకుంటున్న బాలుడిపై తేనెటీగల దాడి.



గోరంట్ల అక్టోబర్ 27 సీమ వార్త మండలంలోని జీనం వాండ్లపల్లి గ్రామం సమీపంలో మంగళవారం సాయంత్రం ఇద్దరు పిల్లలు ఆడుకుంటుండగా ఒకసారిగా తేనెటీగలు దాడి చేయడంతో అదే గ్రామానికి చెందిన బాలు తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ వ్యక్తిని హుటాహుటిన గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వహించారు. బాలు తోపాటు మరో బాలుడు తేనెటీగల దాడిలో స్వల్పంగా గాయపడ్డారు.

హస్తం జన నేస్తం.. ఓటుతో కాపాడుదాం.

....కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా బోయ సునీత.

... పెనుగొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నరసింహులు భార్య బరిలోకి.



గోరంట్ల అక్టోబర్ 27 సీమ వార్త గోరంట్ల మండలం కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా పెనుగొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ సర్పంచ్ పాలసముద్రం నరసింహులు భార్య బోయ సునీత ఎన్నికల బరిలో దిగారు. పాలసముద్రం నరసింహులు గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ గతంలో మాజీ సర్పంచ్ గా గోరంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి అనంతరం కాంగ్రెస్ పార్టీ పెనుగొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఆశీస్సులతో పోటీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున గోరంట్ల మండల జడ్పిటిసి అభ్యర్థిగా నరసింహులు తన భార్య బోయ సునీత తో నామినేషన్ వేయించడం అనంతరం అధికారులకు బీఫామ్ అందజేయడం జరిగింది. దీంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ తరపున ముమ్మర ప్రచారానికి సిద్ధమవుతున్నారు.

కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా మడకశిరలో ముమ్మర ప్రచారం

చీపులేటి లో గార్మెంట్స్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర అక్టోబర్ 27 సీమ వార్త స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం విస్తృతంగా ప్రచార కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు. స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మడకశిరలో కూటమి నాయకులు విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగానే మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పట్టణ సమీపంలోని చీపులేటిలోని గార్మెంట్స్ పరిశ్రమను సందర్శించి, అక్కడ స్థానిక ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జనసేన మున్సిపల్ అభ్యర్థి గుండుమల శారద, గుండుమల రాధాకృష్ణ , కూటమి కుటుంబ సభ్యులు, ప్రముఖ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆడుకుంటున్న బాలుడిపై తేనెటీగల దాడి.



గోరంట్ల అక్టోబర్ 27 సీమ వార్త మండలంలోని జీనం వాండ్లపల్లి గ్రామం సమీపంలో మంగళవారం సాయంత్రం ఇద్దరు పిల్లలు ఆడుకుంటుండగా ఒకసారిగా తేనెటీగలు దాడి చేయడంతో అదే గ్రామానికి చెందిన బాలు తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ వ్యక్తిని హుటాహుటిన గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వహించారు. బాలు తోపాటు మరో బాలుడు తేనెటీగల దాడిలో స్వల్పంగా గాయపడ్డారు.

జిల్లా అథ్లెటిక్స్‌లో అసిఫ్‌కు ప్రథమ స్థానం



ప్రొద్దుటూరు, అక్టోబర్ 27 (సీమవార్త): కడపలోని వైఎస్ఆర్ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్‌లో సోమవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో శ్రీవిద్యా జూనియర్ కళాశాల విద్యార్థి ఎస్. అసిఫ్ ప్రతిభ కనబరిచాడు. అండర్-19 విభాగంలో 5 కి.మీ., 6 కి.మీ. పరుగు పోటీల్లో ప్రథమ స్థానం సాధించి, నవంబర్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.ఓ.వి. రమణారావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎస్. శ్రీకాంత్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ ఎం. రామమోహన్ విద్యార్థిని అభినందించారు.

పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకున్న 68 మంది ఉద్యోగులు.



పెనుకొండ అక్టోబర్ 27 సీమవార్త. పట్టణంలో ప్రభుత్వ సెంట్రల్ హైస్కూల్ లో మంగళవారం 68 మంది ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు ను వినియోగించు కున్నారు. పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీఓ ఆనందకుమార్ పర్యవేక్షించారు.

ఎంపీపీ అభ్యర్థి కె.మంజునాథ్‌కు బీ-ఫారం అందజేత



రొద్దం, అక్టోబర్ 27 (సీమవార్త): రొద్దం మండల ఎంపీపీ అభ్యర్థి కె.మంజునాథ్‌కు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు మంగళవారం బీ-ఫారం అందజేశారు. మంత్రి పర్సనల్ అసిస్టెంట్ కె.నాగేంద్ర ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి దేవానంద కుమార్ చేతుల మీదుగా టీడీపీ మండల కన్వీనర్ ఎం.నరహరి, మండల నాయకులు బీ-ఫారం అందజేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ ఎం.నరహరి మాట్లాడుతూ.. మండల నాయకులు, గ్రామాల నాయకులు, కార్యకర్తలందరూ మమేకమై కష్టపడాలని, అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు సహకరించాలని కోరారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అందించిన సంక్షేమ పథకాలను మండల ప్రజలకు వివరించి, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు, టైలర్ ఆంజనేయులు, శ్రీనాథ్, అరుణ్ రెడ్డి, నీరుగంటి వీరాంజనేయులు, పాత్రపల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

35వ వార్డును అభివృద్ధి చేయడమే నా లక్ష్యం.

వైఎస్ఆర్సిపి అభ్యర్థి కోటిరెడ్డి బాలిరెడ్డి .





ధర్మవరం జూలై 27 సీమ వార్త: ధర్మవరం పట్టణంలోని 35వ వార్డును అభివృద్ధి బాటలో నడిపిస్తానని వైయస్సార్సీపి కౌన్సిలర్ అభ్యర్థి కోటిరెడ్డి బాలిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు 35వ వార్డులో ప్రజల నుండి విశేష స్పందన రావడం జరిగింది. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఈ ప్రభుత్వంలో ఏమాత్రం అభివృద్ధి జరగలేదని, మున్సిపల్ కౌన్సిలర్ గా నన్ను గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేస్తానని వారు హామీ ఇచ్చారు. కావున ప్రజలు ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వైయస్సార్సీపి చైర్మన్ అభ్యర్థి కాచర్ల ఆంజనేయులు ను అత్యధిక ఓట్లతో గెలిపించాలని వారు తెలిపారు.

మండల కన్వీనర్ తలారి గంగాధర్‌కు ఘన సన్మానం

...పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మల్లికేతి నాయకుల ఆకాంక్ష



డి.హీరేహాల్, అక్టోబర్ 27 (సీమవార్త): తెలుగుదేశం పార్టీ డి.హీరేహాల్ మండల కన్వీనర్‌గా తలారి గంగాధర్ నియమితులైన సందర్భంగా మల్లికేతి గ్రామ నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గంగాధర్ నాయకత్వంలో మండలంలో పార్టీ మరింత బలోపేతం కావాలని అన్నారు. నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లికేతి గ్రామ టీడీపీ నాయకులు మల్లికేతి గోవిందు, సీపీఎం నాయకుడు హనుమంతు, అంగడి రాజశేఖర్,దొడగట్ట రామాంజినేయులు,నాగలాపురం వెంకటేష్ స్టోర్ డీలర్ శీనా, మరిస్వామి,తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీగా చప్పిడి రమేష్ నాయుడు ఏకగ్రీవం



టి. సుండుపల్లె, అక్టోబర్ 27సీమ వార్త సుండుపల్లి మండలం జి. రెడ్డివారిపల్లె గ్రామపంచాయతీ ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికైన చప్పిడి రమేష్ నాయుడు, సోరంవారిపల్లె ఎద్దులపల్లి నాగార్జున, పొలిమేర పల్లె అందెల వినిత, మడితాడు -1 సమీవల్ల జనసేన, మడితాడు -2 షేక్ ఖాదరవలి కు ఎన్నికల అధికారుల ఏకగ్రీవ ఎన్నికకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

ఎస్సీ కులస్తులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు



చేసిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మడకశిర అక్టోబర్ 27 సీమ వార్త స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణం లోని పూజమ్మ గుడి దగ్గర ఎస్సీ కులస్తులతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి శారద రాధాకృష్ణ, ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు మరియు విధివిధానాలపై చర్చించారు.ఈ సమావేశంలో జనసేన మున్సిపల్ అభ్యర్థి గుండుమల శారద, గుండుమల రాధాకృష్ణ, మండల కన్వీనర్ నాగరాజు , కూటమి కుటుంబ సభ్యులు, నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జోరుగా కూటమి ఎన్నికల సమావేశం

ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కార్యాలయంలో వడ్డెర కులస్తులతో ప్రత్యేక సమావేశం.

హాజరైన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి





మడకశిర అక్టోబర్ 27 సీమ వార్త స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణం లోని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కార్యాలయంలో మంగళవారం వడ్డెర కులస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు విధివిధానాలపై చర్చించారు.ఈ సమావేశంలో , జనసేన మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుండుమల శారద, గుండుమల రాధాకృష్ణ, మండల కన్వీనర్ నాగరాజు , కూటమి కుటుంబ సభ్యులు, నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మడకశిర అభివృద్ధ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర అక్టోబర్ 27 సీమ వార్త మడకశిర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని కూటమి ప్రభుత్వ హయాంలోనే నాయకత్వంలో... మన జనసేన మున్సిపల్ అభ్యర్థి గుండుమల శారద ని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం. రాబోయే ఎన్నికల్లో కూటమి గుర్తుకు ఓటేసి మన మడకశిరను అభివృద్ధితో ముందుకు తీసుకెళ్దాం అని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. మంగళవారం పట్టణం లోని తీరు వీధిలో బలిజ కులస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన కూటమి నాయకులు హాజరైన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మడకశిర పట్టణంలోని తీరువీధిలో బలిజ కులస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు మరియు విధివిధానాలపై చర్చించారు.ఈ సమావేశంలో జనసేన మున్సిపల్ అభ్యర్థి గుండుమల శారద, గుండుమల రాధాకృష్ణ, మండల కన్వీనర్ నాగరాజు గారు బలిజ సంఘం తాలూకా అధ్యక్షుడు మరువపల్లి రామకృష్ణ, విశ్రాంత పిఏసిఎస్ కార్యదర్శి నరసప్ప, మేఘన రమేష్,, కూటమి కుటుంబ సభ్యులు, నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రొద్దం టీడీపీ, బీజేపీ ఎంపీటీసీ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేత



రొద్దం, అక్టోబర్ 27 (సీమవార్త): రొద్దం మండలంలోని కూటమికి చెందిన 14 మందికి మరియు ఒక బీజేపీ అభ్యర్థి ఎంపీటీసీ అభ్యర్థులకు మంగళవారం మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో బీ-ఫారాలు అందజేశారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఆదేశాల మేరకు మంత్రి పర్సనల్ అసిస్టెంట్ కె.నాగేంద్ర అధ్యక్షతన, మండల కన్వీనర్ ఎం.నరహరి ఆధ్వర్యంలో మండల నాయకులు మాధవ నాయుడు, టైలర్ ఆంజనేయులు, శ్రీనాథ్, అరుణ్ రెడ్డి, పవన్, నరసింహులు, నీరుగంటి వీరాంజనేయులు బీ-ఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ నరహరి మాట్లాడుతూ.. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి మీ అందరిపై ఎంతో నమ్మకంతో తెలుగుదేశం పార్టీ తరపున ఎంపీటీసీ టికెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. మీరందరూ మీ గ్రామాల్లో ప్రజల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, రైతులకు ఇస్తున్న సబ్సిడీ విత్తనాలు, కొరత లేకుండా అందిస్తున్న ఎరువులు, ఒకేసారి పెంచిన పెన్షన్లు, పిల్లలకు ఇస్తున్న తల్లికి వందనం, మహిళలకు, దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం వంటి సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. తమ స్థానాల్లో మంచి మెజార్టీ వచ్చేలా కష్టపడాలని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నేతలు, ఎంపీటీసీ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

నన్ను గెలిపిస్తే ప్రతి ఇంటికిగ్యాస్ సిలిండర్ ఉచితంగా పంపిణీ.

మున్సిపల్ ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వండి.

12వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గులగాని సోమశేఖర్.



ధర్మవరం అక్టోబర్ 27 సీమ వార్త : రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన నాకు ప్రజల సాధకబాధకాలు, వార్డు సమస్యలపై పూర్తి అవగాహనతో ఉన్నానని, వార్డులోని ప్రతి ఇంటికి ఉచిత గ్యాస్ సిలిండర్ అందజేస్తానని తెలిపారు. 12వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గులగాని సోమశేఖర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మవరం మున్సిపల్ ఎన్నికలు రాజకీయంగా ప్రతిష్టాత్మకంగా మారుతున్న నేపథ్యంలో 12వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా గులగాని కుటుంబానికి చెందిన వ్యక్తి సోమశేఖర్ ఎన్నికల బరిలో నిలిచారు. వార్డు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతుడైన అభ్యర్థిగా తనకు ఒక్క అవకాశం కల్పించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు.గత కొన్నేళ్లుగా గులగాని కుటుంబం 12వ వార్డు ప్రజలకు వివిధ సేవా కార్యక్రమాల ద్వారా అండగా నిలిచామని పేర్కొన్నారు. తమ తండ్రి గులగాని నారాయణస్వామి మాజీ కౌన్సిలర్ గా ప్రజా సమస్యలపై పోరాడి ప్రజలకు సేవ చేశారని మా కుటుంబం చేసిన సేవలను గుర్తించి, గెలుపే లక్ష్యంగా పోరాటం చేస్తున్నానని వార్డు అభివృద్ధికి పాటుపడే నాకు మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరుతున్నామన్నారు.

గుడి చెరువులో ఎంపీటీసీ అభ్యర్థుల ఖరారు

14 స్థానాలకు 32 మంది పోటీకి సిద్ధం

ఉపసంహరణలతో తేలిన అభ్యర్థుల జాబితా

ఓబులదేవరచెరువు, (అక్టోబర్27) సీమ వార్త:శ్రీ సత్యసాయి జిల్లా ఓబులదేవరచెరువు మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ఖరారైంది. నామినేషన్ల పరిశీలన అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థులలో 35 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో ఎన్నికల బరిలో మిగిలిన అభ్యర్థుల వివరాలను ఎన్నికల అధికారులు వెల్లడించారు. మండలవ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు కలిపి 32 మంది పోటీలో ఉన్నారు.ఎంపీటీసీ స్థానాల వారీగా అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి.అభ్యర్థుల వివరాలు1. అల్లాపల్లి: తెలుగుదేశం పార్టీ తరఫున నీరుగంటి ఉమాదేవి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్. భాగ్యలక్ష్మి పోటీలో ఉన్నారు.2. చింతమానేపల్లి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పందిపోటు కృష్ణవర్ధన్, తెలుగుదేశం పార్టీ తరఫున విష్ణువర్ధన్ పందిపోటు బరిలో నిలిచారు.3. దబురువారిపల్లి: తెలుగుదేశం పార్టీ తరఫున సోమగుట్ట అలివేలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున కుప్పనగారి నిర్మల పోటీ చేస్తున్నారు.4. ఇసగలూరు: తెలుగుదేశం పార్టీ తరఫున శబరీష్ నాయుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున శ్యామల రాసినేని ఎన్నికల బరిలో ఉన్నారు.5. కొండకమర్ల--1: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఆర్. ఆనంద నాయక్, తెలుగుదేశం పార్టీ తరఫున కుమావత్ రవీంద్ర నాయక్ పోటీలో నిలిచారు.6. కొండకమర్ల--2: తెలుగుదేశం పార్టీ తరఫున నాగిరెడ్డిగారి రాజారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎద్దుల సురేంద్రనాథ్ రెడ్డి పోటీ చేస్తున్నారు.7. మిట్టపల్లి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఉప్పతల అశ్వత్థామ, తెలుగుదేశం పార్టీ తరఫున ఉప్పతల రోహిణి బరిలో నిలిచారు.8. ఓబులదేవరచెరువు--1: తెలుగుదేశం పార్టీ తరఫున పిట్టా ఓబులరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున బుద్దల దివాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరఫున వి. సురేష్ కుమార్ పోటీలో ఉన్నారు.9. ఓబులదేవరచెరువు--2: తెలుగుదేశం పార్టీ తరఫున మోపూరి అంజినప్ప, భారతీయ జనతా పార్టీ తరఫున మట్టమడుగు కిష్టప్ప, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మోపూరి గంగులమ్మ పోటీ చేస్తున్నారు.10. సున్నంపల్లి: తెలుగుదేశం పార్టీ తరఫున హరానా గంగరత్నమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున చౌడేపల్లి దొడ్డమ్మ, జనసేన పార్టీ తరఫున వర్గనగారి రమణమ్మ బరిలో నిలిచారు.11. తంగేడుకుంట: తెలుగుదేశం పార్టీ తరఫున టీ. రమాదేవి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున శైలజ పోటీ చేస్తున్నారు.12. తిప్పేపల్లి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున కుర్లి దామోదర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ తరఫున జిలా జర్ల శ్రీనివాసరెడ్డి ఎన్నికల బరిలో ఉన్నారు.13. తుమ్మలకుంట్లపల్లి: తెలుగుదేశం పార్టీ తరఫున షేక్



రజియా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎస్. అసహర్ భాను పోటీ చేస్తున్నారు.14. వెంకటాపురం: తెలుగుదేశం పార్టీ తరఫున ఇద్దే ప్రవీణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున కోటపల్లి హరిత, స్వతంత్ర అభ్యర్థిగా జరిపిటి ఆకులమ్మ పోటీలో నిలిచారు.

ఎన్నికల బరిలో రాజకీయ పార్టీల అభ్యర్థులు

నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగియడంతో మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులపై స్పష్టత వచ్చింది. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకోనున్న నేపథ్యంలో ఆయా గ్రామాల్లో రాజకీయ సందడి పెరగనుంది.ఎంపీటీసీ అభ్యర్థుల ఖరారు ప్రక్రియను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు రాజేంద్ర కుమార్ రెడ్డి, శివరాం ప్రసాద్ రెడ్డి వెల్లడించారు.

ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిర్వహించేందుకు పటిష్ట భద్రతా చర్యలు.

జిల్లా ఎస్పీ సతీష్ కుమార్.

ధర్మవరం అక్టోబర్ 27 సీమ వార్త : మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా చర్యలను చేపట్టడం జరిగిందని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరంలో పలుచోట్ల పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ, త్వరలో జరగనున్న మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికలను సజావుగా నిర్వహిస్తామని వారు తెలిపారు. ఇందులో భాగంగా ధర్మవరం పట్టణంలో ఎన్నికల భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎస్పీ అడిషనల్ ఎస్పీ కె.వి. మహేష్, ధర్మవరం డీఎస్పీ బి.వి. జగన్నాథ్ రాజు తో కలిసి సమస్యాత్మక ప్రాంతాలైన గూడ్స్ కొట్టాలు, రాజేంద్రనగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితులను సమీక్షించడం జరిగిందన్నారు.స్థానిక ప్రజలతో మాట్లాడి, ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని భరోసా కల్పించారు.ధర్మవరం పట్టణంలోని బీఎస్సార్ మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఎస్పీ గారు తనిఖీ చేసామని,ఎన్నికల సామగ్రి భద్రత, కేంద్రాల వద్ద చేపట్టిన రక్షణ చర్యలు, అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి, నిరంతర పర్యవేక్షణతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభపెట్టడం, బెదిరించడం, భయభ్రాంతులకు గురిచేయడం, ఓటు హక్కు వినియోగించుకోకుండా





అడ్డుకోవడం లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఎస్పీ హెచ్చరించారు.ఎన్నికల నిబంధనలు, వర్తించే చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.రౌడీషీటర్లు, గతంలో గొడవలకు పాల్పడిన వ్యక్తులు, ట్రబుల్ మాంగర్స్‌పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఓటర్లు ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలు, బెదిరింపులకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించేందుకు ధర్మవరం డీఎస్పీ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ధర్మవరం పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, వాటిని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించడం ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తామని తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కడైనా గొడవలు, అల్లర్లు లేదా ఇతర అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుంటే వెంటనే గుర్తించి సత్వర చర్యలు తీసుకునేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని వివరించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పోలీసు శాఖ అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు.అదేవిధంగా అడిషనల్ ఎస్పీ కె.వి. మహేష్ పట్టణంలోని లోన్ కోటలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో అల్లర్లు, గొడవలు సృష్టించేందుకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట డీఎస్పీ లు శ్రీ బి.వి. జగన్నాథ్ రాజు, శ్రీనివాసులు, సీఐలు రెడ్డప్ప, జయనాయక్, లింగన్న ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

దర్గా హెున్నూరులో భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమైన హెున్నూరుస్వామి 348వ ఉరుసు మహోత్సవాలు



బొమ్మనహాళ్ మండలము 27 అక్టోబర్ (సీమ వార్త): అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన దర్గా హెున్నూరు గ్రామంలో, ఖాజా సయ్యద్ షా సూఫీ సర్మస్త్ హుసేని చిస్తీ వలి అల్లా (మహాత్మ) గారి 348వ ఉరుసు మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. దాదాపు 400 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ సాంప్రదాయ ఉత్సవాలను గ్రామ పెద్దలు, పీఠాధిపతులు, మరియు ఉరుసు కమిటీ సభ్యులు అంతా కలిసి సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు. వంశపారం పర్యంగా వస్తున్న ఆచారాల ప్రకారం, గ్రామ సముదాయం అంతా ఏకమై ఈ పండుగను ఒక పెద్ద పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నారు. దర్గా మేనేజర్, ట్రస్టీ మరియు 8వ పీఠాధిపతి అయిన సదర్ సజ్జాదా గాదినాషిన్ జాగీర్దార్ సయ్యద్ షా రహమతుల్లా బాద్షా హుసేని చిస్తీ సాహెబ్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ఈ వేడుకల గోడ పత్రికను అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆరు రోజుల పాటు జరిగే ఈ ఉరుసు ఉత్సవాల్లో ప్రతి ఒక్క కార్యక్రమాన్ని పెద్దల సమక్షంలో శాస్త్రోక్తంగా నిర్వహిస్తామని తెలిపారు.ఉరుసు ఉత్సవాల పూర్తి వివరాలు: అక్టోబర్ 27 (మంగళవారం): సాంప్రదాయ గంధం మహోత్సవంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 28 (బుధవారం): భక్తిశ్రద్ధల మధ్య మొదటి దీపారాధన కార్యక్రమం జరుగుతుంది.అక్టోబర్ 29 (గురువారం): రెండవ దీపారాధన మహోత్సవాన్ని నిర్వహిస్తారు. అక్టోబర్ 30 (శుక్రవారం): ప్రధాన ఘట్టమైన ఉరుసు షరీఫ్ ఖంషీర్ (దేవుని సవారి రాత్రి) అత్యంత వైభవంగా జరగనుంది. అక్టోబర్ 31 (శనివారం): పవిత్ర జియారత్ (ఫరుష) కార్యక్రమం ఉంటుంది. నవంబర్ 01 (ఆదివారం): ముగింపు వేడుకగా భక్తులు ఎంతో పవిత్రంగా భావించే ఫకీర్ల సభ (అల్లా తోడు) నిర్వహిస్తారు. భక్తులకు మరియు గ్రామస్థులకు ముఖ్య గమనికలు:గ్రామ పెద్దలు మరియు దర్గా నిర్వాహకులు ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం ప్రత్యేక నిబంధనలను విధించారు. దర్గా ప్రాంగణంలో గంధం ఎక్కించేటప్పుడు, ఖంషీర్ సవారి మరియు ఫకీర్ల సభ జరిగే సమయాల్లో భక్తులందరూ నిశ్శబ్దంగా ఉండాలని, సాంప్రదాయాలను గౌరవించాలని కోరారు. దర్గా చుట్టుపక్కల ఎలాంటి ఫోటోలు, వీడియోలు తీయడానికి వీల్లేదని స్పష్టం చేశారు. అలాగే, ఉరుసు పేరుతో ఎవరైనా చందాలు వసూలు చేస్తే నమ్మవద్దని, ఇష్టపూర్వకంగా చందా ఇవ్వాలనుకునే వారు నేరుగా దర్గా హుండీలోనే వేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని గ్రామ పెద్దలు, పోలీసులు హెచ్చరించారు.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ నిర్వహించిన కదిరి రూరల్ సీఐ నాగేంద్ర , ఎస్సై దిలీప్ కుమార్....



తనకల్లు, అక్టోబర్ 27 సీమ వార్త న్యూస్....ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల తనిఖీ -- శాంతియుత ఎన్నికలకు పోలీసుల సూచనలు...తనకల్లు మండల పరిధిలో రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో హైపర్ సెన్సిటివ్‌గా గుర్తించిన సమస్యాత్మక ప్రాంతాల్లో కదిరి రూరల్ సీఐ నాగేంద్ర , తనకల్లు ఎస్సై పి. దిలీప్ కుమార్ మరియు పోలీసు సిబ్బందితో కలిసి పర్యటించారు.ఈతోడు, సీఆర్‌పల్లి, తనకల్లు జడ్పీ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై పోలీసు సిబ్బందికి తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి..

1. ప్రతి ఓటరు తమ అమూల్యమైన ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా, ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలి. 2. ఎన్నికల సమయంలో ఎవరూ గొడవలకు, వర్గ విభేదాలకు, పరస్పర దాడులకు పాల్పడకూడదు. 3. ఇతరులపై ఒత్తిడి చేయడం, బెదిరించడం, ఓటర్లను ప్రలోభపెట్టడం లేదా ఓటు వేయకుండా అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడకూడదు. 4. ఎన్నికల నిబంధనలు, పోలీసుల ఆదేశాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి.5. సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం, రెచ్చగొట్టే సందేశాలు పంపడం, వదంతులను వ్యాప్తి చేయడం చేయకూడదు. 6. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది. కాబట్టి ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత, ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యం.

బొమ్మనహాళ్ మండలంలో 16 ఎంపీటీసీ స్థానాలకు 37 మంది అభ్యర్థులు బరిలో

ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ, వైకాపా నుంచి 16 మంది చొప్పున పోటీ

జడ్పీటీసీ స్థానానికి నాలుగు పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ

బొమ్మనహాళ్, అక్టోబర్ 27 (సీమవార్త): బొమ్మనహాళ్ మండలంలో పరిషత్ ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. మండలంలోని 16 ఎంపీటీసీ స్థానాలకు మొత్తం 37 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు ఎన్నికల అధికారి బి. గోపాల నాయక్, సహాయ ఎన్నికల అధికారి విజయభాస్కర్ తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన అనంతరం అభ్యర్థుల వివరాలను వెల్లడించారు.మండలంలోని 16 ఎంపీటీసీ స్థానాలకు వివిధ రాజకీయ పార్టీల తరఫున అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇందులో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నుంచి 16 మంది, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైకాపా) నుంచి 16 మంది, జనసేన పార్టీ నుంచి ముగ్గురు, ఇతర పార్టీలకు చెందిన ఇద్దరు అభ్యర్థులు బరిలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. దీంతో మండలంలోని ఎంపీటీసీ స్థానాల్లో రాజకీయ పార్టీల మధ్య పోటీ నెలకొంది.అలాగే బొమ్మనహాళ్ మండల జడ్పీటీసీ స్థానానికి నలుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ తరఫున కొత్తపల్లి మహేంద్ర, జనసేన పార్టీ తరఫున అలివేలు శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ తరఫున కోరి నాగరాజు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్‌కుమార్ బరిలో నిలిచినట్లు వివరించారు. మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు అభ్యర్థులు పోటీలో ఉండటంతో ఎన్నికల సందడి నెలకొంది. ఆయా గ్రామాల్లో అభ్యర్థులు తమ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తూ ఓటర్లను కలుస్తున్నారు. గ్రామాల్లో ప్రజలను కలిసి తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రచార కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు.

సుండుపల్లి జడ్పీటీసీ బరిలో వైసిపి జనసేన

టి సుండుపల్లి అక్టోబర్ 27సీమ వార్త మండల పరిధిలోని జడ్పిటిసి స్థానానికి 6 మంది నామినేషన్లు వేసిన విషయం తెలిసినదే నామినేషన్ ఉపసంహరణలో భాగంగా చివరి రోజు 27వ తేదీ కూటమి తరపున జడ్పిటీసీ జనసేన అభ్యర్థిగా మంగే నాయక్, అలాగే జడ్పిటిసి వైసిపి అభ్యర్థిగా మూడే నాగేంద్ర నాయక్ ఇరువరి నామినేషన్లను అధికారికంగా ప్రకటించడం జరిగింది మిగిలిన నలుగురు వ్యక్తులు తమ నామినేషన్ను ఉపసంహరించుకున్నారని అధికారులు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయ విధానంలో మామిడిలో అంతర పంటలు



టి సుండుపల్లె అక్టోబర్ 27సీమ వార్త మండల పరిధిలోని రెడ్డివారి పల్లిలో ఉన్న సరస్వతమ్మ గతంలో ఎన్ పి ఎం ప్రోగ్రామ్లో జిల్లా కమిటీ మెంబర్ గా పనిచేసిన అనుభవంతో తనకున్న ఒక ఎకరా పొలంలో ప్రధాన పంట మామిడిలో అంతర పంటలుగా మిరప వంగ టమేటా ఆకుకూరలు కనకంబరాలు బీరా మొదలైన రకాలైన సాగు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఈ మహిళను ఈరోజు తన అనుభవాలను పంచుకుంటూ ప్రతి ఒక్క సభ్యురాలు తప్పకుండా వారి కుటుంబాలకు ప్రకృతి వ్యవసాయ విధానంలో ఆవు మూత్రము ఆవు పేడ శెనగపిండి బెల్లము గుప్పెడు పుట్టపర్తి తో తయారుచేసిన ద్రవ జీవామృతాన్ని తయారు చేసుకుని ఆ ద్రావణాన్ని మొక్కలపై పిచికారీ చేసుకుంటుందని తెలియజేస్తున్నారు ఈ విధానం వలన పేడ మరియు మూత్రము వాసనకు ఆకులపై ఉన్నటువంటి కీటకాల పురుగుల గుడ్లు చనిపోతాయని దానివలన పురుగుల శాతం తగ్గుతుందని ఖర్చులు కూడా తక్కువ అనగా 100 200 లోపలే తయారు చేసుకోవచ్చని ఆమె ఈరోజు సందర్శించినటువంటి ప్రకృతి వ్యవసాయం మోడల్. వీర నాగయ్య కు ఐ సి ఆర్ పి లు ఆంజనేయులుకు రామచంద్ర శివరాం ప్రసాద్ ఈ సందర్భంగా పచ్చ దోమ గుర్తించి ఎల్లో అట్టలు ఏర్పాటు చేయించడం జరిగినది. ఈ విధానం వలన ఆరోగ్యవంతమైన కూరగాయల పండించుకోవచ్చని తెలపడం జరిగినది భూమాతను కాపాడుదాం గోమాతను కాపాడుదాం

ఓటర్లను కలవనివ్వకుండా అడ్డంకులు.. ఫయాజ్ బాషా ప్రచారంపై పోలీసుల ఆంక్షలు

అధికార పార్టీ ఒత్తిడితోనే అడ్డుకుంటున్నారని వైసీపీ నేతల ఆగ్రహం

ఎన్నికల అధికారులు జోక్యం చేసుకోవాలని డిమాండ్



తాడిపత్రి, అక్టోబర్ 27 సీమవార్త: తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ అప్రజాస్వామికానికి పాల్పడుతోందని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. వైసీపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి హీరాపురం ఫయాజ్ బాషా ప్రచారాన్ని అధికార పార్టీ ఒత్తిడితోనే పోలీసులు అడ్డుకుంటున్నారని విమర్శిస్తున్నారు. మంగళవారం రాత్రి సమయంలో వార్డుల్లో ఓటర్లను కలుస్తూ ప్రచారం చేస్తున్న ఫయాజ్ బాషాను పోలీసులు అడ్డుకున్నారు. ఇది ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని వైసీపీ శ్రేణులు మండిపడుతున్నారు. అధికారంలో ఉన్నామని అడ్డుకుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని, ఎన్నికల అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ప్రతి అభ్యర్థికి స్వేచ్ఛగా ప్రచారం చేసుకునే అవకాశం కల్పించాలని, పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ఎంపీటీసీ ఎన్నికల బరిలో 27 మంది అభ్యర్థులు.....

ఉపసంహరణలతో తేలిన అభ్యర్థుల జాబితా...

నంబులపూలకుంట:అక్టోబర్ 27 (సీమవార్త):మండలంలో ఎంపీటీసీ ఎన్నికల పోటీకి సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ మంగళవారం ముగిసింది. మండలంలోని 9 ఎంపీటీసీ స్థానాలకు మొత్తం 41మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, ఉపసంహరణ అనంతరం 27మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచినట్లు ఎన్నికల అధికారి వెంకటస్వామి నాయక్, ఎంపీడీవో పార్థసారథి లు తెలిపారు. బరిలో నిలిచిన అభ్యర్థుల్లో వైఎస్సార్‌సీపీ తరఫున 9మంది , తెలుగుదేశం పార్టీ తరఫున 8 మంది, జనసేన ఒకరు ఉన్నారు. వీరితో పాటు 9 మంది స్వతంత్ర అభ్యర్థులు, పోటీలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. దీంతో మండలంలో స్థానిక ఎన్నికల సందడి మరింత పెరిగింది. అభ్యర్థులు తమకు అనుకూలంగా ఓటర్ల మద్దతు కూడగట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఎంపీటీసీ స్థానాలవారీగా ఎన్. పి.కుంట 1 వైఎస్సార్‌సీపీ తరఫున అనూష టీడీపీ తరఫున సైదాబాను, స్వతంత్ర అభ్యర్థి ఆసిఫా ఎన్.పి. కుంట 2 వైఎస్సార్‌సీపీ తరఫున టి. భాస్కర్ జనసేన తరఫున అశోక్ పి. కొత్తపల్లి వైఎస్సార్‌సీపీ తరఫున హేమలత, టీడీపీ తరఫున జి.తులసి వెలిచలమల వైఎస్సార్‌సీపీ తరఫున నాగరత్నమ్మ టీడీపీ తరఫున డి.నారాయణమ్మ స్వతంత్ర అభ్యర్థి డి.రామాంజులు బలిజపల్లి వైఎస్సార్‌సీపీ తరఫున వెంకటనారాయణ టీడీపీ తరఫున రవీంద్ర నాయక్ స్వతంత్ర అభ్యర్థిగా మునుస్వామి టి.ఎన్.పల్లి వైఎస్సార్‌సీపీ తరఫున వెంకటరెడ్డి టీడీపీ తరఫున పౌల్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థులు వేణుగోపాల్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి ధనియాని చెరువు వైఎస్సార్‌సీపీ తరఫున భగవద్గీత టీడీపీ తరఫున నాగేశ్వరమ్మ స్వతంత్ర అభ్యర్థి వసుంధర ఎదురుదొన వైయస్సార్సీపి తరఫున పురుషోత్తం రెడ్డి టిడిపి తరఫున కమలమ్మ స్వతంత్ర అభ్యర్థులు రామచంద్ర, రాజారెడ్డి మద్రికొమ్మ దీన్నే వైయస్సార్సీపి తరఫున వేడి గింజల వనజ టిడిపి తరఫున పావని స్వతంత్ర అభ్యర్థి రాజేశ్వరి ఎన్నికల బరిలో నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణ ముగియడంతో అభ్యర్థులు ఎన్నికల ప్రచారంపై దృష్టి సారించనున్నారు. గ్రామాల్లో ఓటర్లను కలుస్తూ తమకు మద్దతు ఇవ్వాలని కోరేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు కొనసాగిస్తున్నారు.

మండల పరిషత్ బరిలో దిగిన...తెలుగు తమ్ముళ్లు.

... 22 కు గాను 21 స్థానాల్లో పోటీకి సై.. 1 స్థానంలో బిజెపి పోటీ.

.....4 స్థానాల్లో టిడిపి జనసేన అభ్యర్థులకు ఇరువురికి బీ ఫారాలు.

....4 స్థానాల్లో పొత్తు ధర్మంలో కుదరని ఏకాభిప్రాయాలు... పోటా పోటీ బి ఫారాలు అందజేత.



గోరంట్ల అక్టోబర్ 27 సీమ వార్త గోరంట్ల మండల పరిషత్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జరుగుతున్న ఎన్నికల్లో మండలంలోని 22 ఎంపీటీసీ స్థానాలకు గాను 21 చోట్ల పార్టీ అభ్యర్థులను బరిలకు దింపుతూ ఆ అభ్యర్థులకు పార్టీ అధిష్టానం బీ ఫారాలు అందజేయడం జరిగింది. కూటమి పొత్తుల భాగంగా గోరంట్ల లో ఒక ఎంపీటీసీ స్థానాన్ని బిజెపికి కేటాయించడం జరిగింది. అయితే అదే కూటమిలో భాగంగా తెలుగుదేశం పార్టీ జనసేన మధ్య అభ్యర్థుల ఎంపిక మరియు ఏకాభిప్రాయాల్లో తేడాలు రావడంతో మండలంలోని నాలుగు స్థానాల్లో టిడిపి జనసేన అభ్యర్థులకు రెండు పార్టీలు బి ఫారాలు ఇవ్వడం చర్చ నియాంశంగా మారింది. బరిలో నిలిచిన టిడిపి అభ్యర్థులు వీళ్లే.... గోరంట్ల మండలంలోని 22 ఎంపీటీసీ స్థానాల పోటీలో.... గోరంట్ల 1 వ ఎంపీటీసీ అభ్యర్థిగా కక్కల రఘునాథ్ రెడ్డి, 2 వ ఎంపీటీసీ అభ్యర్థిగా దేవాంగం శ్రీనివాసులు, 3 వ ఎంపీటీసీ అభ్యర్థిగా బిజెపి పార్టీకి చెందిన మేదర శ్రీనివాసులు, 4 వ ఎంపీటీసీ అభ్యర్థిగా సాహిదా, 5 వ ఎంపీటీసీ అభ్యర్థిగా సింగిరెడ్డిపల్లి నందిని అలాగే మండలంలోని బూదిలి ఎంపీటీసీగా శ్రావణి, గంగంపల్లి ఎంపీటీసీగా జితేంద్ర నాయక్, గౌని వారి పల్లి ఎంపీటీసీగా విజయలక్ష్మి, కమ్మవారిపల్లి ఎంపీటీసీగా లక్ష్మీ దేవమ్మ, కొండాపురం ఎంపీటీసీగా కవిత, మల సముద్రం ఎంపీటీసీగా రంగయ్య, మల్లాపల్లి ఎంపీటీసీగా భారతి, మందలపల్లి ఎంపీటీసీగా సావిత్రమ్మ, నార్సింపల్లి ఎంపీటీసీగా నాగభూషణ, పాలసముద్రం ఎంపీటీసీగా సంధ్య, పుట్టగుండ్లపల్లి ఎంపీటీసీగా శారద భాయ్, రెడ్డి చెరువు పల్లి ఎంపీటీసీగా నిడిమామిడప్ప, వడిగేపల్లి ఎంపీటీసీగా సన్నప్ప , వానవోలు 1 వ ఎంపీటీసీగా లక్ష్మీనారాయణ, 2 వ ఎంపీటీసీగా నారాయణప్ప, వెంకటరమణ పల్లి జినం నరేష్ కుమార్ లు బీఫారాలు తీసుకొని బరిలో నిలిచారు. అయితే ఇందులో నాలుగు స్థానాల్లో పొత్తులో చర్చలు సఫలం కాకపోవడంతో టిడిపి పోటీ చేస్తున్న జనసేన పార్టీ నుంచి నాలుగు స్థానాల్లో జనసేన సైతం పోటీకి సిద్ధమైంది. పోటాపోటీగా నాలుగు స్థానాలు టిడిపి జనసేన... మండలంలో టిడిపి జనసేన పొత్తు వికటించి నాలుగు స్థానాల్లో జనసేన పోటా పోటీకి సిద్ధమైంది ఇందులో భాగంగా గోరంట్ల 1 వ ఎంపీటీసీ స్థానం నుంచి పాగుతోట వెంకటేష్, కమ్మవారి పల్లి ఎంపీటీసీగా లక్ష్మి, గౌని వారి పల్లి ఎంపీటీసీగా అలివేలమ్మ, మందలపల్లి ఎంపీటీసీగా శిల్ప లు జనసేన పార్టీ అధిష్టానం నుంచి బీఫారాలు తీసుకొని పోటాపోటీగా బరిలో దిగారు. అయితే గోరంట్ల మండల జడ్పిటిసి స్థానాన్ని జనసేనకు కేటాయించడంతో టిడిపి అభ్యర్థి గా బరిలో నిలిచిన సీనప్పపల్లి రవి భార్య అధిష్టానం ఆదేశాల మేరకు నామినేషన్ విత్ డ్రా చేసుకోవడం జరిగింది.

జేసీ నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యం.. 39వ వార్డులో ప్రచారం జోరు




తాడిపత్రి, అక్టోబర్ 27 సీమవార్త: తాడిపత్రి మున్సిపాలిటీ 39వ వార్డులో చిలమకూరు అఖిల టీడీపీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ వార్డు నుంచి కూటమి తరపున పోటీ చేస్తున్న చిలమకూరు అఖిల మీసాల నారాయణస్వామి, దేవగుడి గంగాధర్, వెంకట రమణమ్మ, పవన్, కంబగిరి బృందం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి వీధిలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.జేసీ ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలోనే తాడిపత్రి అభివృద్ధి సాధ్యమవుతుందని, కూటమి ప్రభుత్వం అండతోనే వార్డు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అభ్యర్థులు ప్రజలకు వివరించారు.గత వైసీపీ పాలనలో 39వ వార్డు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాల సమస్యలు ఇప్పటికీ అలాగే ఉన్నాయని వారు గుర్తు చేశారు. తమను గెలిపిస్తే చిలమకూరును మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతామని, మహిళలు, వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.ప్రచారంలో మహిళలు హారతులు పట్టి అభ్యర్థులకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమానికి స్థానిక ప్రజలు, యువత, మహిళల నుంచి విశేష స్పందన లభించింది.

మండల పరిషత్ బరిలో నిలిచిన... వైసిపి అభ్యర్థులు.

... 22 స్థానాల్లో బలమైన పోటీకి బలమైన అభ్యర్థుల ఎంపిక.

.... జడ్పిటిసి బరిలో పులేరు అరిఫా.



గోరంట్ల అక్టోబర్ 27 సీమ వార్త గోరంట్ల మండల ఎంపిటిసి ఎన్నికల బరిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీకి మేము సైతం అంటూ బరిలో నిలిచారు.నగోరంట్ల మండలంలోని 22 ఎంపీటీసీ స్థానాలకు 22 స్థానాలకు అధికార పార్టీ అభ్యర్థులను దీటుగా ఎదుర్కొనే విధంగా అభ్యర్థులను ఎంపిక చేశారు.వీరితోపాటు మండల జడ్పిటిసి అభ్యర్థిగా పూలేరు కు చెందినఅరిఫా జడ్పిటిసి బరిలో నిలిచారు. బరిలో నిలుస్తున్న 22 మంది అభ్యర్థులు వీళ్లే..... మండలంలోని 22 స్థానాల్లో లో భాగంగా గోరంట్ల 1 వ ఎంపీటీసీకి కురుబ సత్యనారాయణ, 2 వ ఎంపిటిసీ కి జొన్న ఆంజనేయులు, 3 వ ఎంపిటిసి కి పఠాన్ నూరి, 4 వ ఎంపీటీసీకి మేదర శంకర, 5 వ ఎంపిటిసి కి గొల్ల కళావతి, 6 వ ఎంపీటీసీకి పుష్పవతి అలాగే మండలంలోని మందలపల్లి ఎంపీటీసీగా కృష్ణవేణి, గౌని వారి పల్లి ఎంపీటీసీగా అశ్విని, పాలసముద్రం ఎంపీటీసీగా మునీశ్వరమ్మ, మల సముద్రం ఎంపీటీసీగా రామచంద్రప్ప, కొండాపురం ఎంపీటీసీగా లక్ష్మీనరసింహ,వానవోలు 1 వ ఎంపీటీసీగా సత్యనారాయణ, వానవోలు 2 వ ఎంపీటీసీగా జయశ్రీ, గంగంపల్లి ఎంపీటీసీగా లీలాబాయి, కమ్మవారి పల్లి ఎంపీటీసీగా గౌరమ్మ, వెంకటరమణ పల్లి ఎంపీటీసీగా సవిత, బూదిలి ఎంపీటీసీగా నాగజ్యోతి, నార్సింపల్లి ఎంపీటీసీగా నాగభూషణ్ రెడ్డి, వడిగేపల్లి ఎంపీటీసీగా నాగరాజు, రెడ్డి చెరువు పల్లి ఎంపీటీసీగా ఆనంద్, మల్లాపల్లి ఎంపీటీసీగా లక్ష్మీ దేవమ్మ, పుడగుండ్లపల్లి ఎంపీటీసీగా శారద భాయ్ లను వైసిపి అధిష్టానం ఎన్నికల బరిలోకి దింపింది.

గొంగిటిపల్లి , సోమిరెడ్డిపల్లిలో చంద్రకళ ఆనందకుమార్ ఎన్నికల ప్రచార జోరు!

కూటమి అభ్యర్థి ప్రచారానికి తరలివచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు



లేపాక్షి అక్టోబర్ 27 సీమ వార్త: లేపాక్షి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. మండల పరిధిలోని గొంగిడిపల్లి, సోమిరెడ్డిపల్లి గ్రామాల్లో జడ్పీటీసీ అభ్యర్థి ఎం. చంద్రకళ ఆనందకుమార్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటిస్తూ ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డైరెక్టర్ జయప్ప, జిల్లా ప్రతినిధి ఆనందకుమార్, ఎంపీటీసీ అభ్యర్థి ఈడిగ శివశంకర్ గౌడ్ పాల్గొన్నారు. వీరితో పాటు సోమిరెడ్డిపల్లి గ్రామస్తులు, గొంగిడిపల్లి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచార కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ప్రచారంలో పాల్గొనడంతో ఎన్నికల సందడి నెలకొంది. స్థానిక నాయకులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో ప్రచార కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. రానున్న ఎన్నికల్లో ప్రజల మద్దతు కూడగట్టేందుకు అభ్యర్థి, కూటమి నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు.

కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలి

:-మంత్రి సవితమ్మ విజ్ఞప్తి



పెనుకొండ అక్టోబర్ 27 సమవార్త. మున్సిపాలటీ ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థులకు మద్దతుగా రాష్ట్ర మంత్రి సవితమ్మ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. మంగళవారం పట్టణంలోని 5వ వార్డు బీజేపీ అభ్యర్థి విజయలక్ష్మి, 12వ వార్డు అభ్యర్థి హేమలత, 13వ వార్డు జనసేన అభ్యర్థి సాహితీ శభారీశ్, 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రమణమ్మ, 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి హేమవతి, చైర్మన్ అభ్యర్థి త్రివేంద్ర మూర్తికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు.కూటమి అభ్యర్థులకు ప్రజలు తమ అమూల్యమైన ఓటుతో మద్దతు తెలిపి విజయానికి సహకరించాలని మంత్రి సవితమ్మ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 30వ తేదీనే పెన్షన్ల పంపిణీ.

మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య.



ధర్మవరం అక్టోబర్ 27 సీమ వార్త ; ధర్మవరం పట్టణంలోని 48 వార్డులలో 17,555 మంది పెన్షన్ దారులకు సచివాలయ ఉద్యోగుల ద్వారా అక్టోబర్ 30వ తేదీ న పెన్షన్ పంపిణీ జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, 48 వార్డులలో సచివాలయ ఉద్యోగులు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పెన్షన్ పంపిణీ చేస్తారని, పెన్షన్ దారులు ఇంటివద్ద ఉండాలని, మా కార్యాలయ సిబ్బంది వచ్చినప్పుడు సమయానికి సహకరించాలని వారు తెలిపారు. ఎవరికి ఎటువంటి లంచం ఇవ్వరాదని, ఎవరైనా లంచం అడిగితే మా దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. మొత్తం 48 వార్డులలో17,555 మందికి 7 కోట్ల,71 లక్షల, 80 వేల 500 రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. తదుపరి ఎన్నికల కార్యక్రమం ఉన్నందున పెన్షన్ తీసుకోని వారికి నవంబర్ 5వ తేదీ లోపు తప్పక ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

రెడ్డిపల్లెలో ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం



నల్లమాడ: అక్టోబర్ 27 (సీమ వార్త): మండల పరిధిలోని రెడ్డిపల్లె గ్రామంలో ఏకల్ గ్రామోత్తాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ను పూజ కార్యక్రమంతో ప్రారంభించారు.దీంతో రెడ్డిపల్లె వైఎస్సార్ సర్కిల్--వంకరకుంట రోడ్డులోని క్వాటర్స్‌లో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సబ్ సెంటర్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగభూషణ్,కోఆర్డినేటర్ గురివిరెడ్డి,టైలరింగ్ శిక్షకురాలు ఈశ్వరమ్మ, సమితి సభ్యుడు,పాఠశాల ఉపాధ్యాయుడు ఆంజనేయులు ,శిక్షణార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ..మహిళలు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు.శిక్షణ పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు.కోఆర్డినేటర్ గురివిరెడ్డి మాట్లాడుతూ.. వివిధ రకాల టైలరింగ్ డిజైన్లలో శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు,విద్యార్థులు పాల్గొన్నారు.

పేపర్ ప్లేట్ల ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం.

.... షార్ట్ సర్క్యూట్ వల్ల... మూడు లక్షల విలువైన మెటీరియల్ అగ్నికి ఆహుతి.



గోరంట్ల అక్టోబర్ 27 సీమ వార్త. పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో గల దీపిక ఎంటర్ప్రైజెస్ పేపర్ల తయారీ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుని తీవ్ర మొత్తం వాటిల్లింది. ఫ్యాక్టరీ ప్రొప్రైటర్ కవిత తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి.రోజువారి ఫ్యాక్టరీ నిర్వహణలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఫ్యాక్టరీలు ఎవరూ లేమని ఆ సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి మంటలు వ్యాపించి తీవ్ర మొత్తం వాటిల్లిందని తెలిపారు. పేపర్ ప్లేట్ల తయారీ కోసం నిర్వహించిన ముడిచారుకు తో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోవడంతో దాదాపుగా మూడు లక్షల మొత్తం వాటిలిందని వారు తెలిపారు. అగ్ని ప్రమాద సంఘటనను సమంత అధికారులకు సకాలంలో తెలియజేశామన్నారు.

అచ్చవెల్లి గంగమ్మను దర్శించుకుని కూటమి విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం



పులివెందుల అక్టోబర్ 27 (సీమ వార్త): పులివెందుల మండలం కొత్తపల్లె మాజీ సర్పంచ్ గంగాధర్ యాదవ్ సతీమణి, పులివెందుల మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థి బొంగాని భారతి యాదవ్ గారితో పాటు పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి, పులివెందుల నియోజకవర్గ పరిశీలకుడు సామకోటి ఆదినారాయణ అచ్చవెల్లి గంగమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పులివెందుల మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థి భారతి యాదవ్ విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజలను కలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి, ఘనవిజయం చేకూర్చాలని అభ్యర్థించారు.

కూటమి విజయమే లక్ష్యంగా పులివెందులలో మారెడ్డి లతా రెడ్డి ఎన్నికల ప్రచార జోరు!



పులివెందుల అక్టోబర్ 27 (సీమ వార్త):పులివెందుల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పులివెందుల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీత కుమారిని, 23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బాచే కమలమ్మని గెలిపించాలని కోరుతూ మారెడ్డి లతా రెడ్డి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి 23వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి, భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం.

ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి జకియా ఖానమ్ ప్రచారం.



ధర్మవరం అక్టోబరు 27 సీమ వార్త: ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్సీ, డిప్యూటీ స్పీకర్ జకియా ఖానమ్ మంగళవారం సాయంత్రం ధర్మవరం పట్టణంలోని 1వ వార్డు గుడ్‌సెట్ కొట్టాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ తరఫున 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సాకే లక్ష్మీదేవికి మద్దతుగా ఆమె వార్డులో పర్యటించి స్థానిక ప్రజలను కలుసుకున్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సాదిక్ భాషా, ఫైరోజ్‌తో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. వార్డులోని ప్రజలను నేరుగా కలుసుకుంటూ బీజేపీ అభ్యర్థి సాకే లక్ష్మీదేవికి మద్దతు తెలిపి, ఆమెను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గుడ్‌సెట్ కొట్టాల్లో నిర్వహించిన ప్రచారంలో భాగంగా సాకే లక్ష్మీదేవికి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని జకియా ఖానమ్, హరీష్ బాబు తదితర నాయకులు ప్రజలను కోరారు. అదేవిధంగా ధర్మవరం మున్సిపాలిటీలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి ప్రజలు తమ మద్దతు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

28 మార్చి నాటికి 114 చెరువులకు నీళ్లు..

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. కళ్యాణదుర్గం నుంచి ముద్దినాయనపల్లి మీదుగా హనిమిరెడ్డిపల్లి వరకు తారు రోడ్డు నిర్మాణం పూర్తయిందని, త్వరలో బస్సు సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. నియోజకవర్గంలోని చెరువులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కళ్యాణదుర్గం ప్రాంత కరువుకు శాశ్వత పరిష్కారం చూపేలా 114 చెరువులకు సాగునీరు అందించే బృహత్ పథకాన్ని 2028 మార్చి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.చాపిరి చెరువుకు నీరందించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్న ఎమ్మెల్యే, చెరువు కోసం భూములిచ్చిన రైతులకు పరిహారంగా ఎకరాకు రూ.లక్ష తన వేతనం నుంచి అందిస్తానని ప్రకటించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలు గమనించాలని, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అభ్యర్థి గోళ్ళ లక్ష్మీదేవి వెంకటేష్, ఎంపీటీసీ అభ్యర్థి పూర్ణిమ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోగి లక్ష్మీదేవి రమేష్, సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున పాల్గొన్నారు

భారీ చోరీ కేసును ఛేదించిన పోలీసులు

సికింద్రాబాద్ మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంట్లో భారీ చోరీ జరిగింది. 15లక్షల నగదు, 1.18కిలోల బంగారు ఆభరణాల చోరీ కి గురయింది. పోలీసులు కేసును రెండు రోజుల్లోనే ఛేదించారు. చోరీ నగదు, బంగారం యధాతధంగా స్వాధీనం చేసుకున్నారు. ఇంటి గుట్టు తెలిసిన కార్పెంటర్ చోరీకి పాల్పడినట్లు మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్ వెల్లడించారు. బోదుప్పల్ కు చెందిన వడ్రంగి వెలిశాల భరత్ ఇల్లు కట్టుకొని అప్పులపాలైయాడు. దొంగతనం చేయడం ద్వారా అప్పుల నుండి బయట పడాలనే దూర లోచన చేసాడు. దాదాపు 15ఏళ్లుగా పరిచయమున్న వైద్యుల ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డాడు. ఇంటితో పాటు పరిసరాలలో సీసీ కెమెరాలు లేక పోవడం శోచనీయం. సీపీ ఆదేశాలతో మీ సురక్ష 2.ా కార్యక్రమం చేపడుతున్నాము. ఇందులో సీసీ కెమెరాలకు అధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు డీసీపీ వెల్లడించారు. సీసీ కెమెరాల ఏర్పాటు వలన నేరాల నియంత్రణతో పాటు, నేరాల డిటెక్షన్ కూడా త్వరగా చేయడానికి సహాయ పడతాయని అన్నారు.

ఇంటర్ కాలేజీల మీద వేసిన ఫైన్ ఎత్తివేయాలి

హైదరాబాద్ ఇంటర్ బోర్డు సెక్రెటరీ టాస్క్ ఫోర్స్ కమిటీ పేరుతో విధింపులకు గురిచేస్తుంది. 2025-26 కి ఫైర్ ఎన్ఓసి లు ఇచ్చాక అందరి అధికారులు ఎలా ఆమోదించారు. ఫేక్ సర్టిఫికెట్ ఇచ్చినవారిపై మేం పోలీసుల దృష్టికి , హైడ్రా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళామని తెలంగాణ ప్రైవేటు జూనియర్ కాలేజ్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ నేతలు ఆరోపించారు.

గెలిచి చూపిద్దాం... "బాబు" కు గిఫ్ట్ నిద్దాం..!!

-మొదటిపేజీ తరువాయి

ఏకగ్రీవం కాగా అందులో నాగసముద్రం- దండు ఓబులేసు, బసంపల్లి -రమణ, చెన్నెకొత్తపల్లి-2 నాగరాజు, మేడాపురం-1 పసల లక్ష్మీకాంతమ్మ, వెంకటంపల్లి - అరుణ ఆత్మకూరు మండలంలో 4 స్థానాల్లో ఏకగ్రీవాలు కాగా అందులో, బి.యాలేరు-మల్లికార్జున రెడ్డి, ముట్టాల-గీతారాణి, సింగంపల్లి-గోవింద నాయక్, వేపచెర్ల-లక్ష్మీదేవి అనంతపురం రూరల్ మండలంలో 4 స్థానాల్లో ఏకగ్రీవం కాగా అందులో ఆకుతోటపల్లి-2 వీణాప్రియ, కక్కలపల్లి కాలనీ-2 గుర్రం రాధమ్మ, కందుకూరు-1 ఓబులేష్, కురుగుంట-ఎం.వెంకటేష్ కనగానపల్లి మండలంలో 3 స్థానాలు ఏకగ్రీవం కాగా అందులో కె.ఎన్.పాళ్యం-అంజనప్ప, తగరకుంట-సాకే స్వాతి, వేపకుంట -చిన్న కుల్లాయప్ప. రాప్తాడు మండలంలోని బొమ్మేపర్తిలో మల్లేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారంతా ఆయా మండలాల ముఖ్య నాయకులతో కలిసి అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతని మర్యాదపూర్వకంగా కలిశారు. వారంతా ఎమ్మెల్యే సునీతకు పుష్పగుచ్ఛాలు అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన ఎంపీటీసీలకు శాలువాలతో సత్కరించి.. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయం మనపై మరింత బాధ్యత పెంచిందని.. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.

కక్కలపల్లి కాలనీలో వైసిపికి షాక్

ఒకవైపు ఏకగ్రీవాల జోరు కొనసాగుతుండగానే, మరోవైపు నియోజకవర్గంలో ప్రతిపక్ష వైసిపికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అనంతపురం రూరల్ మండలం, కక్కలపల్లి కాలనీ ఎంపిటీసీ-3 పరిధికి చెందిన 15 మంది ముఖ్య వైసిపి నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో వారందరికీ ఆమె కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పరిటాల సునీత చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై వైసిపిని పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యం ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు...

దేశంలో సుభిక్ష పాలన కాంగ్రెస్తోనే సాధ్యం..!!

-మొదటిపేజీ తరువాయి

వైసిపి పోటీ పడుతున్నాయని ఇందులో టిడిపి అంటే అవినీతి పార్టీ అని, వైసిపి రౌడీయిజం పార్టీ అని ఎద్దేవా చేశారు. ప్రస్తుత దేశ పరిస్థితుల దృష్ట్యా తిరిగి కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ అధికారంలోకి వస్తేనే ప్రజా సంక్షేమం ప్రజా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా రైతులు పంటలు పండగ గిట్టుబాటు లభించక తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారని, ఆత్మాభిమానం చంపుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కేంద్రంలో ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఉన్న సందర్భంలో రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేసి రైతుల కష్టాలకు ఒక పరిష్కారం చూపారన్నారు. అలాగే తెలంగాణలోనూ కర్ణాటకలోనూ కూడా రెండు లక్షల వరకు రైతుల రుణమాఫీ చేసిన సంగతిని ఆయన గుర్తు చేశారు. అందుకే దేశానికి వెన్నుముగా కీర్తించబడుతున్న రైతాంగం బాగుపడాలంటే రైతుల కష్టాలు తీర్చే కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు. మరోవైపు విపరీతంగా పెరుగుతున్న ధరల కారణంగా ప్రజా జీవితం అస్తవ్యస్తంగా మారుతోందని కేంద్రం గాని రాష్ట్రం గాని అధిక ధరలను తగ్గించే స్థితిలో లేవని అన్నారు. ప్రజలు క్షేమంగా జీవించాలంటే కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యమని అన్నారు కేంద్రానికి రాష్ట్రానికి సందేశం ఇచ్చే విధంగా ప్రజలు వ్యవహరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మార్పుకు శ్రీకారం చుట్టాలని మళ్ళీ కాంగ్రెస్ పార్టీ వస్తేనే దేశంలోనైనా రాష్ట్రంలోనైనా అందరికీ నచ్చే పాలన అందించేందుకు ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరయ్య చౌదరి, పట్టణ అధ్యక్షులు నాగరాజు, డిసిసి సభ్యులు తిమ్మప్ప, ఈశ్వర ప్రసాద్, కొలిమి దాదా పీర్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

కాటేదాన్‌లో కెమికల్ బ్లాస్ట్..

ఇద్దరికి గాయాలు

ఒకరి పరిస్థితి విషమం..

ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స...

రంగారెడ్డి కాటేదాన్ లోని బాటిళ్ల తయారీ కంపెనీలో కెమికల్ బ్లాస్ట్ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.ఈ ఘటనలో సాయి అనే వ్యక్తికి ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. అలాగే కాలిపాదం సగం మేరకు తెగిపోవడంతో అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రస్తుతం ఇద్దరూ ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ప్రమాదానికి గల కారణాలు, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మరో ఎనిమిదిమంది ఖైదీలు దొరికారు

చెన్నై తేని జైలునుంచి పరారయిన ఖైదీల్లో మరో ఎనిమిది మంది పోలీసులకు దొరికిపోయారు. డ్రోన్ సహయంతో వారిని గుర్తించారు. తేని లోని ఆటవీ ప్రాంతంలో వీరిని గుర్తించారు. మొత్తం పదిహేడు మంది జైలు నుంచి తప్పించుకోగా, పదమూడు మంది ఖైదీలను పోలీసులు పట్టుకున్నారు. మిగిలిన నలుగురికోసం గాలింపు ముమ్మరం చేసారు. మరోవైపు, ఖైదీల పరారీ విషయంలో తొమ్మిది మంది జైలు అధికారులు, సిబ్బందిని సస్పెండ్ చేసారు.

రెండేళ్ల కుమార్తెతో సహా దంపతుల ఆత్మహత్య

హైదరాబాద్ కూకట్‌పల్లిలో విషాదంఘటన చోటు చేసుకుంది. కేపీహెచ్‌బీ కాలనీ మూడో ఫేజ్‌లో ఆర్థిక ఇబ్బందులతో దంపతులు లతమ రెండేళ్ల కుమార్తె తో సహా ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతులను పశ్చిమ బెంగాల్‌కు చెందిన గోపి, సమతగా గుర్తించారు. తమ చావుకు ఎవరూ కారణం కాదని, ఇతరులను వివరాలు అడగవద్దని గోడపై రాశారు.

ఖాళీ బిందెలతో నిరసన

తాండూరు తాండూరు పట్టణంలో ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి వస్తున్నా.. కొన్ని ప్రాంతాల్లో మాత్రం ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఒకవైపు ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజతో కలిసి పలు వార్డుల్లో పర్యటించి సమస్యలను పరిశీలిస్తుండగా.. మరోవైపు తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 34వ వార్డు ప్రజలు ఖాళీ బిందెలతో నిరసనకు దిగారు. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని 19 నుంచి 23వ వార్డుల్లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఇదే సమయంలో పట్టణంలోని 34వ వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా మారడంతో స్థానిక కౌన్సిలర్ సుప్రీత ఆధ్వర్యంలో కాలనీవాసులు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. గత 15 రోజులుగా మిషన్ భగీరథతో పాటు మున్సిపల్ కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా కావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీ అవసరాలకు నీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. కాలనీవాసుల నిరసనపై స్పందించిన మున్సిపల్ అధికారులు మధ్యాహ్నం నీటి ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేశారు. దీంతో స్థానికులకు కొంతమేర ఉపశమనం లభించింది. అయితే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా తాత్కాలిక పరిష్కారమేనని.. తమకు పూర్తిస్థాయిలో తాగునీరు అందేలా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోతే తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని కౌన్సిలర్లు సుప్రీత, కర్ణాకర్ హెచ్చరించారు.

చింతలు తీర్చేందుకే ప్రజల చెంతకు

రేగులపల్లిలో 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్'

అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

గ్రామ సమస్యలపై ఆరా.. అభివృద్ధి పనులపై సమీక్ష



కరీంనగర్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే లక్ష్యంతో చేపట్టిన 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్' కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ఉమ్మడి జిల్లా లోని బెజ్జంకి మండలం రేగులపల్లి గ్రామంలో పర్యటించారు. వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రామం లోని అన్ని వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, గ్రామాభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పం లక్ష్మి, గైని జ్యోతి, దుగ్యాని లావణ్య, గాండ్ల పద్మ, నరాల ఐలవ్వ, జంగిలి రజిత, నిషాని రాధవ్వ, ఉత్కం పద్మ, మాతంగి అనసూర్య, బోనగిరి భవాని, రేకొండ రేవతి, తాళ్ల మల్లీశ్వరి, బండారి రాధ తదితర లబ్ధిదారుల ఇళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల వివరాలు, నిర్మాణ పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని, వారి చింతలు తీర్చేందుకే 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్' కార్యక్రమం ద్వారా ప్రజల చెంతకు వస్తున్నట్లు తెలిపారు. పేదలకు సొంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రేగులపల్లి గ్రామానికి 26 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు కేవలం ఎనిమిది ఇళ్ల నిర్మాణాలు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. మంజూరైన ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయకముందే అదనపు ఇళ్ల కోసం కోరడం సమంజసం కాదని పేర్కొన్నారు. లబ్ధిదారులందరూ తమ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకుని గృహప్రవేశాలు జరుపుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయంతో పాటు, అవసరమైన లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా అదనంగా రూ. 2 లక్షల వరకు రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ పర్యటనలో పలు సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వాటిలో ట్రాన్స్‌కోకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత ఏఈని ఆదేశించినట్లు వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జంగిలి లక్ష్మి-తిరుపతి, ఎంపీడీవో కె. ప్రవీణ్ కుమార్, బెజ్జంకి పీఏసీఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్, వైస్ చైర్మన్ పర్ష సంతోష్, ఏఎంసీ మాజీ చైర్మన్ పులి కృష్ణ, ఏపీఎం పర్షరాం, ఎంపీవో ఖలీం, మండల వ్యవసాయ అధికారి సంతోష్, ట్రాన్స్‌కో ఏఈ మహేష్, ఆర్‌డబ్ల్యూఎస్ఏ అనిత, ఆర్ఐ, జీపీవో ప్రశాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొట్టె రాజిరెడ్డి, నాయకులు తిరుపతి రెడ్డి, జీల లింగం, భైర సంతోష్, ప్రసాద్, భూమిరెడ్డి, జె. సంపత్, ఎర్రోజు రాజు తదితరులతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మద్యం విక్రయాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి

బెల్ట్ షాపుల నిషేధం, వైన్‌షాపులు?బార్లను శివారు ప్రాంతాలకు తరలించాలి

ప్రధాని మోదీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కొలిపాక శ్రీనివాస్ విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 27: తెలంగాణ రాష్ట్రంలో మద్యం విక్రయాలు పెరుగుతున్న నేపథ్యంలో బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధించాలని, బహిరంగ ప్రదేశాల్లో అక్రమంగా మద్యం విక్రయించే వారిపై భారీ జరిమానాలతో పాటు కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొలిపాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేస్తూ లేఖ రాశారు.

మద్యం ఆదాయం పెరుగుతున్నా ప్రజలకు ప్రయోజనం ఏది?

2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి మద్యం విక్రయాల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గణనీయంగా పెరిగిందని శ్రీనివాస్ పేర్కొన్నారు. గతంలో సుమారు రూ.10 వేల కోట్లుగా ఉన్న మద్యం ఆదాయం ప్రస్తుతం రూ.42 వేల కోట్లకు చేరిందని మాజీ ఐఏఎస్ అధికారి, లోక్‌సత్తా వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జయప్రకాశ్ నారాయణ పేర్కొన్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మద్యం ఆదాయంపై ఆధారపడకుండా ప్రజల సంక్షేమం, ఉపాధి కల్పన, అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

బెల్ట్ షాపులపై కఠిన నిబంధనలు అమలు చేయాలి

గ్రామాలు, పట్టణాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరగడం వల్ల కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్నాయని శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం సేవనం వల్ల కుటుంబ కలహాలు, రోడ్డు ప్రమాదాలు, ఆరోగ్య సమస్యలు, ఇతర సామాజిక సమస్యలు పెరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. మద్యం విక్రయాల నియంత్రణకు మేధావులు, సామాజికవేత్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సదస్సు నిర్వహించి సమగ్ర విధానాన్ని రూపొందించాలని సూచించారు.

వైన్‌షాపులు, బార్లను నివాస ప్రాంతాలకు దూరంగా శివారు ప్రాంతాలకు తరలించే అంశాన్ని పరిశీలించాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. తక్కువ ధరకు లభించే మద్యం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలపై అవగాహన పెంచడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు, విక్రయ నియంత్రణలను కఠినంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజలకు మౌలిక వసతులే ప్రాధాన్యం కావాలి

దేశంలోని కొన్ని గ్రామాల్లో ఇప్పటికీ తాగునీరు, రహదారులు, వీధి దీపాలు వంటి కనీస మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రభుత్వాలు ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు కేటాయించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు, ఇతర తప్పనిసరి వ్యయాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు తగిన నిధులు అందేలా ఆర్థిక నిర్వహణ చేపట్టాలని సూచించారు.

మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీల పెన్షన్లపై చర్చ జరగాలి

మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలకు ప్రభుత్వ ఖజానా నుంచి పెన్షన్లు చెల్లించే విధానంపైనా శ్రీనివాస్ ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజలు చెల్లించే పన్నుల వినియోగంలో పారదర్శకత ఉండాలని, ప్రజాప్రతినిధుల పెన్షన్ల విధానంపై చట్టపరమైన, ఆర్థికపరమైన అంశాలను సమగ్రంగా సమీక్షించాలని కోరారు. ఈ అంశంపై మేధావులు, న్యాయ నిపుణులు స్పందించి ప్రజలకు స్పష్టత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

లేఖను ప్రజా ప్రయోజన వ్యాజ్యంగా పరిగణించాలి

తాను లేవనెత్తిన ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు, న్యాయ నిపుణులు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ కోరారు. మద్యం విక్రయాల నియంత్రణ, బెల్ట్ షాపుల నిర్మూలన, ప్రజలకు మౌలిక వసతుల కల్పన, ప్రజాధన వినియోగంలో పారదర్శకత వంటి అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. తన లేఖలోని అంశాలను సుప్రీంకోర్టు ప్రజా ప్రయోజన వ్యాజ్యంగా స్వీకరించే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశవ్యాప్తంగా మద్యం విక్రయాల నియంత్రణకు సమగ్ర చర్యలు చేపట్టాలని కొలిపాక శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు.

ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని: రామగుండం నియోజకవర్గంలోని 1100 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్స్‌ను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పంపిణీ చేశారు. మంగళవారం ఎన్‌టీపీసీలోని కాకతీయ కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. పేద ప్రజలకు సొంత ఇల్లు కల్పించడం ద్వారా వారి జీవితాల్లో భరోసా, భద్రత కల్పించాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. మొదటి విడతలో ఇళ్లు మంజూరు కాని అర్హులైన లబ్ధిదారులకు రెండో విడతలో అవకాశం కల్పించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.రామగుండం నవనిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు. రామగుండం ప్రాంతంలో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు ప్రజల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జరామగుండం పారిశ్రామిక ప్రాంతంగా మరింత అభివృద్ధి చెందేలా, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో ముందుకు వెళున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పేదలకు ఇళ్లు, సంక్షేమ పథకాల అమలుకు సమాన ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. రామగుండం రూపురేఖలను మార్చి, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి లబ్ధి చేకూరేలా కృషి చేస్తామని, అర్హులైన వారెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి. ముస్తఫా, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు